
ప్రజాశక్తి
గురువారం 2 మే 2024
12 పేజీలు
తిరుపతి
చిత్తూరు





ఊరూరా సంబర'మే'

- ఉద్యమ స్ఫూర్తితో ఎర్రజెండా రెపరెపలు
- కార్మిక హక్కులను కాపాడుకుందామని ప్రతిన
- ఎన్నికల్లో కార్మిక వ్యతిరేకులను ఓడించాలని పిలుపు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, చిత్తూరు అర్బన్, యంత్రాంగం

మేడే.. కార్మిక కర్షకులకు పండుగ రోజు.. ఉద్యమ స్ఫూర్తితో తిరుపతి, చిత్తూరు జిల్లాల వ్యాప్తంగా ఎర్రజెండాలు రెపరెపలాడాయి.. ఆటో కార్మికుల నుంచి ఉద్యోగుల స్థాయి వరకూ 'కార్మిక హక్కులను కాపాడుకుందాం' అని ప్రతినబూనారు. ప్రస్తుతం జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కార్మిక వ్యతిరేకులను ఓడించాలని వక్తలు పిలుపునిచ్చారు. ఊరూరా కార్యాలయాల వద్ద, పరిశ్రమల వద్ద, ఆటోస్టాండ్ల వద్ద ఎర్రజెండాలు రెపరెపలాడాయి. కార్మిక కర్షకులు ఖాకీడ్రస్సు, ఎర్ర షర్టులు, చీరలు ధరించి ఆకర్షనీయంగా కనిపించారు. మేడే వర్ధిల్లాలి, కార్మిక చట్టాలను కొనసాగించాలి అంటూ నినదించారు. మిఠాయిలు పంచిపెట్టారు. కార్మికులంతా కలిసి అన్నదానాలు చేశారు. మేడే 139వ దినోత్సవం వామపక్ష శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపింది. ప్రపంచ కార్మికులారా ఏకం కండి అన్న నినాదం మరోసారి మార్మోగింది.


చిత్తూరు సిఐటియు కార్యాలయంలో జెండావిష్కరణలో వాడ గంగరాజు


తిరుపతి సిఐటియు కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న సీనియర్ నేత ఎవి వర్మ

తిరుపతి జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.బాలసుబ్రమణ్యం, కందారపు మురళి ఆధ్వర్యంలోనూ, చిత్తూరు జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు ఆధ్వర్యంలో జెండావిష్కరణ జరిగింది. తిరుపతి రూరల్ అగ్రికల్చర్ కళాశాల వర్కర్స్ యూనియన్ జెండాను ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.సాయిలక్ష్మి, చీనినిమ్మ పరిశోధన కేంద్రం వద్ద జయచంద్ర, పెరుమాళ్లపల్లి ఎఆర్ఎస్ కేంద్రం వద్ద కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి గండికోట నాగ వెంకటేష్ ఆవిష్కరించారు.

(వార్తలు, ఫొటోఫీచర్ సెంటర్‌స్ప్రెడ్‌లో..)


తిరుపతి అగ్రికల్చర్ యూనివర్సిటీలో బాలాజీ, జయచంద్ర, సాయిలక్ష్మిలు

రేపు డయల్ యువర్ ఈవో

ప్రజాశక్తి -తిరుమల : డయల్ యువర్ ఈవో కార్యక్రమం మే 3వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుపతి టీటీడీ పరిపాలన భవంలోని మీటింగ్ హాల్‌లో జరగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877- 2263261.



గిరిజనుల గుడిసెలు తొలగింపు

- అటవీశాఖ కార్యాలయం ఎదుట ధర్నా
- జాయింట్ సర్వే చేయాలని డిమాండ్

2 లో

పింఛన్ల పంపిణీ ప్రశాంతం

లబ్దిదారులు ఆందోళన చెందొద్దు : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ బుధవారం ప్రారంభమయ్యింది. వయోవృద్ధులకు, విభిన్న ప్రతిభావంతులకు, మంచానికే పరిమితమైన వారికి సచివాలయ సిబ్బంది ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. మే 1నే డిబిటి ద్వారా పెన్షనర్ల ఖాతాల్లోకి నేరుగా జమ చేశారు. మేడే సెలవు కారణంగా రెండో తేదీ నుంచి బ్యాంకుల్లో నగదు డ్రా చేసుకోవచ్చని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బుధవారం పింఛన్ల పంపిణీని ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేశారు. తిరుపతి రూరల్ కెసి పేటలోని విభిన్న ప్రతిభావంతులకు సచివాలయ సిబ్బంది పింఛన్ పంపిణీ చేయడాన్ని పరిశీలించారు. అనంతరం

2 లో


వికలాంగునికి పింఛన్ అందిస్తున్న తిరుపతి జిల్లా కలెక్టర్

ఎన్నికల తాయిలాలు పట్టివేత

- తిరుపతిలో చీరలు
- తడలో భారీగా మద్యం

ప్రజాశక్తి -తిరుపతి సిటి, తడ

పోలీసులకు అందిన సమాచారం మేరకు దాడులు చేసి ఎన్నికల తాయిలాలను బుధవారం పట్టుకున్నారు. మితిన్ రెసిడెన్సీలో నగదు చీరలు పంపిణీ అవుతున్నాయి అన్న సమాచారంతో యూనివర్సిటీ పోలీసులు బుధవారం దాడులు చేశారు. సీల్డ్ కవర్లో ఉంచిన నగదు తో పాటు చీరలు ఉన్న మూటను స్వాధీనం చేసుకున్నారు. ఇన్కమ్ టాక్స్ అధికారుల సమక్షంలో వాటిని పరిశీలించి వెల్లడిస్తామని యూనివర్సిటీ సిఐ మురళీమోహన్ వెల్లడించారు.

సచివాలయంలో మద్యం కేసులు

చంద్రగిరి మండలం ఐతేపల్లిలో వైసిపి సర్పంచి బరితెగించి ఏకంగా సచివాలయంలోనే మద్యం సీసాలను దాచి తాళాలు వేశారని టిడిపి నేతలు గుర్తించి ఫ్లయింగ్ స్క్వాడ్‌కు ఫిర్యాదు చేశారు. తాళాలు పగలగొట్టి చూడగా మూడు కేసులు ఉన్నాయి. సర్పంచి ఫజిల్లా అంజాద్‌ను ఎన్నికల అధికారులు విచారిస్తున్నారు. నెలరోజులుగా తాళాలు ఇవ్వలేదని పంచాయతీ కార్యదర్శి చంద్రబాబు తెలిపారు.


తడ వద్ద స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యం

బీవీపాళెం చెక్‌పోస్టు వద్ద

తడ మండలం భీమునివారిపాళెం చెక్ పోస్టు వద్ద

2 లో

(మొదటి పేజీ తరువాయి)

పింఛన్ల పంపిణీ ప్రశాంతం

రామచంద్రాపురం మండలం సి.రామాపురంలోనూ పరిశీలించారు. మహేష్‌కుమార్ మంచానికే పరిమితమైన విభిన్న ప్రతిభావంతునికి పెన్షన్‌ను స్వయంగా అందజేశారు. వడమాలపేట మండలం పూడిలోనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. గృహ సందర్శన ద్వారా అందించాల్సిన పింఛన్లు 70శాతంపూర్తి చేశామని ఎంపిడిఒ తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ డిబిటి ఫెయిలైన వారికి ఇంటివద్దకే పింఛన్ అందేలా చర్యలు చేపట్టామన్నారు. ఎవరూ అందోళన చెందవద్దని తెలిపారు. ఇంఛార్జి పీడీ ప్రభావతి, తిరుపతి రూరల్ ఎంపిడిఓ రమేష్, ఆర్సి పురం ఎంపిడిఓ ప్రత్యూష, వడమాలపేట ఎంపిడిఓ సుజాత, డిఆర్డిఎ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల తాయిలాలు పట్టివేత

పెద్దఎత్తున మద్యం పట్టుకున్నారు. ఎస్ఇబి అధికారులు తెలిపిన వివరాల మేరకు.. పాండిచ్చేరి నుంచి నెల్లూరు వైపు వెళుతున్న మినీ లారీని తనిఖీ చేయగా భారీగా మద్యం కేసులు లభ్యమయ్యాయి. మినీ లారీ కేరళకు చెందిందని పేర్కొన్నారు. లారీలో మొత్తం 300 కేసులు అనడగా 14,400 క్వార్టర్ బాటిళ్లు ఉన్నాయి. వీటి విలువ దాదాపు 7 లక్షల 42వేలుగా గుర్తించారు. లారీ డ్రైవర్ ఫిరోజ్‌ను అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్‌ను విచారించగా లారీలో చేపలను రవాణా చేస్తుంటానని, వాహనంలో మద్యం కేసులు పెట్టి ఐస్ బాక్సులు ఉన్నాయని, వాటిని నెల్లూరులోని ఓ ఐస్ ఫ్యాక్టరీ వద్దకు చేర్చాలని నాలుగువేలు బత్తా ఇచ్చారని తెలిపారు. తనకేమీ తెలియదన్నారు. పట్టుబడిన సరుకు పుదుచ్చేరిలోని బాలాజీ ఎంటర్‌ప్రైజెస్ గ్లోబల్ బేవరేజస్ పరిశ్రమ నుంచి వస్తున్న ఆల్వేస్ సూపర్ స్ట్రాంగ్ పేరుతో ఉందన్నారు. దీన్ని ఏప్రిల్ 30న తయారు చేసినట్లుగా మద్యం బాటిళ్లపై సీలు ఉంది. సిఐ రమేష్‌బాబు, సూళ్లూరుపేట ఎఇ ఎస్.రమేష్ ఉన్నారు.

గిరిజనుల గుడిసెలు తొలగింపు

అటవీశాఖ కార్యాలయం ఎదుట ధర్నా
జాయింట్ సర్వే చేయాలని డిమాండ్

ప్రజాశక్తి-డక్కిలి

మండలంలోని మోపూరు రోడ్డు ప్రాంతానికి చెందిన గిరిజనులు ఏర్పాటు చేసుకున్న గుడిసెలను మంగళవారం రాత్రి అటవీశాఖ అధికారులు దాడులు చేసి ధ్వంసం చేశారు. పలువురు గిరిజనులను వారు అదుపులోకి తీసుకొని వెంకటగిరి అటవీశాఖ కార్యాలయానికి తరలించారు. విషయం తెలుసుకున్న గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసి పెంచలయ్య మోపూరు రోడ్డు ప్రాంతానికి చెందిన గిరిజనులతో కలిసి బుధవారం వెంకటగిరి అటవీశాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డక్కిలి మండలం పలుగోడు గ్రామం లో అగ్రవర్ణాలు అటవీ శాఖ బోర్డులు పెట్టి వందల ఎకరాలు భూములు సాగు చేసుకుంటే పట్టించుకోని అధికారులు గిరిజనులు నివాసాలు ఏర్పరచుకున్న మేత పరంబోకు భూములను తమ శాఖకు చెందినవంటూ వాటిని ధ్వంసం చేసి పలువురిని అరెస్ట్ చేసి కొట్టారని ఆరోపించారు. ఈ విషయాన్ని గూడూర్ ఆర్డీవో దష్టికి తీసుకెళ్లామని, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. గిరిజనులు నివాసాలు ఏర్పాటు చేసుకున్న భూములు మేత పోరంబోకు భూములని, గతంలో డక్కిలి తహసిల్దార్ ఇప్పటికే తమకు లిఖితపూర్వకంగా సర్టిఫికెట్ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే అధికారులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు గిరిజనులపై దౌర్జన్యాలను ఆపాలని డిమాండ్ చేశారు. అటవీశాఖ అధికారులు దౌర్జన్యం నశించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఓ దశలో అటవీ శాఖ అధికారులకు గిరిజనులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం చోటు చేసుకోవడంతో వెంకటగిరి పోలీసులు రంగ ప్రవేశం చేసి వివాదాన్ని తత్కాలికంగా సద్దు మణిగేలా చేశారు. గిరిజన సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు తలపల చెంచు మల్లికార్జున్ రావు, నాయకులు ఇండ్లమల్లి కార్జున్, మోపూరు అడివయ్యా, మహిళా నాయకురాలు చందేటి ఉష, మురళి పాల్గొన్నారు.



వెంకటగిరి అటవీ శాఖ కార్యాలయం వద్ద ధర్నాకు దిగిన గిరిజనులతో మాట్లాడుతున్న అటవీ , పోలీస్ అధికారులు

ఈవియంలకు రెండో విడత రాండమైజేషన్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి నియోజకవర్గంలోని 274 పోలింగ్ కేంద్రాలలోని అసెంబ్లీ స్థానాలకు కేటాయించిన ఈవిఎంలకు రెండవ విడత కంప్యూటర్ రాండమైజేషన్‌ను తిరుపతి నియోజకవర్గం జనరల్ అబ్జర్వర్ ఉజ్వల్ కుమార్ గోష్, తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ సమక్షంలో బుధవారం తిరుపతి ఎలక్షన్ రిటర్నింగ్ కార్యాలయమైన తిరుపతి అర్బన్ ఎమ్మార్వో కార్యాలయంలో ఈవియంలను కేటాయించే విషయంలో సిద్ధం చేశారు. తిరుపతి అసెంబ్లి నియోజకవర్గంలోని ప్రతి ఒక్క పోలింగ్ స్టేషన్ కు ఒక కంట్రోల్ యూనిట్, ఒక వివి ప్యాట్, మూడు బ్యాలెట్ యునిట్స్ కేటాయించడం జరిగిందని, ఏపి పోలింగ్ కేంద్రాలకు ఏపి ఈవియంలను, వివి ప్యాట్లను కేటాయిస్తున్నామనే విషయాలను పోటీ చేస్తున్న అభ్యర్థుల సమక్షంలో సెకండ్ కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, అర్బన్ తహసీల్దార్ నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీ శిల్ప కళాశాలలో ప్రవేశానికి
దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ వేంకటేశ్వర సాంప్రదాయ ఆలయ శిల్ప కళాశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను సాంప్రదాయ కళంకారి కళలో డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొంది. కళాశాలలో జూన్ 17వ తేదీ వరకు దరఖాస్తులు పొందవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 17వ తేదీ సాయంత్రంలోపు కళాశాలలో సమర్పించాల్సి ఉంటుంది. 4 సంవత్సరాల డిప్లొమా, 2 సంవత్సరాల సర్టిఫికెట్ కోర్సులో చేర దలచిన విద్యార్థులు కోర్సుల విద్యార్హతలు, ఇతర వివరాల కోసం వెబ్‌సైట్‌ను గానీ, కళాశాల కార్యాలయాన్ని 0877-2264637, 9866997290 నంబరులో గానీ కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని పేర్కొన్నారు.

పింఛన్ల పంపిణీని పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ పర్యవేక్షించారు. బుధవారం ఉదయం కమిషనర్ నగరంలోని 33, 34 వార్డు పరిధిలో డోర్ టు డోర్ పింఛను పంపిణీ కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలించారు. కమిషనర్ స్వయంగా పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను సొమ్ములను అందించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక పరిధిలో మొత్తం 16,627 పింఛన్లకు గాను.. 11,587 పింఛన్లను డీబీటీ విధానంలో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని, మిగిలిన 5,040 మంది లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ సొమ్ములు అందించడం జరిగిందన్నారు. అన్ని సచివాలయాల పరిధిలో వార్డు అడ్మిన్, వెల్ఫేర్, ఇతర కార్యదర్శుల ద్వారా ఉదయం 6 గంటల నుంచే క్లస్టర్ వారీగా ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందించారన్నారు. 94శాతానికి పైగా పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. బ్యాంకు ఖాతాలకు జమచేసిన పింఛన్లకు సంబంధించి సమాచారాన్ని ఇప్పటికే సంబంధిత లబ్ధిదారులకు ఫోన్ ద్వారా, స్వయంగా తెలియజేయడం జరిగిందన్నారు. ఏదైనా కారణాలతో సొమ్ములు బ్యాంకులో జమకాని పక్షంలో అలాంటి వారికి 3వ తేదీన ఇంటి వద్దకే వచ్చి పింఛన్ల అందించడం జరుగుతుందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, వార్డు కార్యదర్శులు, సీవోలు పాల్గొన్నారు

రెండో విడత ర్యాండమైజేషన్

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్ : ఈవిఎంల రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటన్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు నిర్వహించారు. బుధవారం జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్లు వేసిన అభ్యర్థులు, పార్టీల ఏజెంట్ల సమక్షంలో రెండోవిడత ఈవిఎంల ర్యాండమైజేషన్ నిర్వహించారు. గతంలో జిల్లా కేంద్రంలోని ఈవిఎం గోడాన్‌లో మొదట విడతగా కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసి చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి, దాని పరిధిలోని పార్లమెంట్‌కు కేటాయించిన ఈవిఎంలను పరిశీలించడం జరిగిందన్నారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 226 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఈవిఎంలను రెండో విడతగా కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్, బ్యాలెట్ యూనిట్, (బియు - 226) కంట్రోల్ యూనిట్ (సి యు - 226)226 వివి ప్యాట్లను అభ్యర్థులు, ఏజెంట్లు సంక్షమలో ఆరు రౌండ్లు కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసి పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం, బియులు, సియులు వివి ఫ్యాట్ 20 శాతం రిజర్వులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఓలు శ్రీనివాసులు రెడ్డి, విజయలక్ష్మి, నామినేషన్లు వేసిన అభ్యర్థులు, పార్టీల ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన బుధవారం కెవిబి పురం మండలంలో చోటు చేసుకుంది. కెవిబిపురం మండలంలోని మఠం పంచాయతీకి సంబంధించి డంపింగ్ యార్డ్ వద్ద గుర్తు తెలియని మహిళ (70) మృతి చెంది వుండడాన్ని గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే కెవిబిపురం ఎస్ఐ షరీఫ్ నేతృత్వంలో ఏఎస్ఐ లోకనాథం వారి సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పరిశీలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ తీవ్ర ఎండ వేడిమి కారణంగా మృతి చెంది వుంటుందని పేర్కొన్నారు. మహిళ ప్రస్తుతం మఠం డంపింగ్ యార్డ్ వద్ద నుండి మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కి తరలించినట్లు పేర్కొన్నారు. ఈ మీకు సంబంధించిన వారు ఎవరైనా ఉంటే వెంటనే కేవిబి పురం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ 9491074520, ఏఎస్ఐ 8790499783 నెంబర్లను కు సమాచారం అందించాలని కోరారు.

ఈతకు వెళ్లి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్: వేసం తపం తీర్చుకునేందుకు ఈత కోసం వెళ్లిన వ్యక్తి బావిలోనే మృతి చెందిన సంఘటన బుధవారం చౌడేపల్లి మండలంలో చోటు చేసుకుంది. పుంగనూరు అగ్నిమాపక కేంద్ర అధికారి సుబ్బరాజు కథనం మేరకు... చౌడేపల్లి పరిధిలోని బీసీ కాలనీ సమీపంలో వ్యవసాయ బావిలో పడి వ్యక్తి కనిపించలేదన్న సమాచారం అందుకుని సిబ్బందితో వచ్చి చూశామని, రెస్క్యూ టీం సురేష్ బాబు లోకేష్ రెడ్డి కేశవులు బావిలో గాలించగా మృతదేహం లభించిందని తెలిపారు. మృతుడు తిరుపతి రూరల్ పాడిపేటకు చెందిన రమేష్ గా గుర్తించారు. చౌడేపల్లిలో జరుగుతున్న గంగ జాతరకు బంధువుల ఇంటికి వచ్చి వేసవి తాపం తీర్చుకునేం దుకు బావికిలోకెళ్లి రమేష్ బాబు మృతి చెందాడు. చౌడేపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా రమేష్ బాబు మూర్చ వచ్చి బావిలో మునిగిపోయినట్లు బంధువుల పేర్కొంటున్నారు.

నేడు బిసిల ఐక్యత సభ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతిలోని 29 బిసి కులాలతో రామతులసి కళ్యాణ మండపంలో ఐక్యత సభను గురువారం నిర్వహిస్తున్నామని టిడిపి నాయకులు జగన్నాథం అన్నారు. బుధవారం ఆయన స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. ఈ సమావేశంలో అంబూరు సింధుజ, సత్తు మధుసూదన్ యాదవ్, హేమంత్ యాదవ్, కట్టా జయరాం యాదవ్, ఆముదాల తులసీదాస్, శంభోల హరినాథ్, చంద్ర ఆచారి పాల్గొన్నారు.

ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి: ఎస్ఐ

ప్రజాశక్తి -రామచంద్రాపురం: చంద్రగిరి నియోజక వర్గంలో రామచంద్రాపురం మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో స్థానిక ఎస్ఐ చిరంజీవి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో బుధవారం కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమణయ్య, యోబు, ధనుంజయులు, రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి-నాయుడుపేట: తిరుపతి జిల్లా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ చింతా మోహన్ తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చందనమూడి శివ బుధవారం ఉదయం నాయుడుపేటలో ప్రచారంలో భాగంగా ఎలక్షన్ దగ్గర పడుతున్న సమయంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చింతా మోహన్ మాట్లాడుతూ ఈ పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రముడి శివతో కలసి నాయుడుపేట మొత్తం తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.

ఉమ్మడి మ్యాని ఫెస్టోతో అన్ని వర్గాలకు న్యాయం: రుద్రకోటి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): జనసేన, టిడిపి అధినాయకత్వం అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన ఉమ్మడి మ్యాని ఫెస్టోను రూపొందించడం శుభ పరిణా మం అని తిరుపతి పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం అన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు బాబ్జి, రాజేష్ ఆచారి, విశ్వనాథం, వెంకట ముని, గోవింద ఆచారి, రామయ్య, రమేష్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లతో నేదురుమల్లి భేటీ



ఆటో డ్రైవర్లతో సమావేశమైన నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి -వెంకటగిరి: మేడే సందర్భంగా వెంకటగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పట్టణంలోని ఆటో ఆటో డ్రైవర్స్ యూనియన్ సంఘ నాయకులతో బుధవారం స్థానిక ఎంజెఆర్ భవనంలో భేటీ అయ్యారు. ఆయన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆటో టాక్సీ డ్రైవర్లకు అండగా ఇప్పటికే వాహన మిత్ర పథకం అమలు చేస్తోందని, మళ్లీ వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి వాహన మిత్ర ద్వారా డ్రైవర్లకు రు పదివేల నుంచి 20 వేలకు సాయం అందించేందుకు మ్యానిఫెస్టోలో పొందపరచారని వివరించారు. కార్మికులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కలిమిలి రాంప్రసాద్ రెడ్డి దొంతు బాలకృష్ణ, జి ఢిల్లీ బాబు, దొంత శారద పాల్గొన్నారు.

ఎంపిపి టిడిపిలో చేరిక



ప్రజాశక్తి -వెంకటగిరి: వెంకటగిరి రూరల్ ఎంపిపి తంబిరెడ్డి తనుజ రెడ్డి, శివారెడ్డి దంపతులు బుధవారం నెల్లూరులో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎంపిపి తనుజా రెడ్డి దంపతులు మాట్లాడుతూ ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేస్తామని తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని వారు అభిప్రాయపడ్డారు.

తాగునీటి సమస్య లేకుండా చూడండి

మండల అధికారులకు ఎంపిపి ఆదేశం



మాట్లాడుతున్న ఎంపిపి గూడూరు భాస్కర్‌రెడ్డి

ప్రజాశక్తి - బాలాయపల్లి : ఈ ఏడాది ఎండలు తీవ్రంగా వున్నాయని, మండలం లో ఏ గ్రామంలోనూ తాగునీటికి ప్రజలు అవస్థలు పడకుండా ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని ఎంపిపి గూడూరు భాస్కర్ రెడ్డి మండల అధికారులను ఆదేశించారు. మండలంలోని స్త్రీ శక్తి భవనం లో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మరమ్మతులకు గురైన చేతిబోర్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్య ధోరణి వీడాలని హెచ్చరించారు. ప్రజా సమస్యల కోసం అందరూ కలిసి పనిచేసి సమస్యలు పరిష్క రించాలని కోరారు. ఏఏ గ్రామాలలో ఓవర్ హెడ్ ట్యాంకులకు ఉన్న బోర్ల దుస్థితి, వాటి మోటార్లు లేని పరిస్థితులు వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సచివా లయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు బాధ్యతగా ఈ పని చేయాలన్నారు.

నిద్రావస్థలో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు

గత కొంత కాలంగా గ్రామీణ ప్రాంతా ల్లో భూగర్భ జలం అడుగంటి తాగునీటికి అల్లాడుతున్నా ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ అధికారు లు నిర్లక్ష్యంగా వున్నారని ప్రజా ప్రతి నిధులు తెలిపారు. మన్నూరు మిట్ట, మన్నూరు గిరిజనులు భూగర్భ జలం అడు గంటడంతో తాగునీటికి అలమ టిస్తున్నా రని అధికారులు మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి దృష్టికి తీసు కొచ్చా రు. ప్రత్యామ్నాయంగా మన్నూ రు మిట్ట గిరిజన వాడలో బోరు ఏర్పాటు చేయాలని కోరారు. కొత్తూరు, గాజులపల్లి ఊట్లపల్లి, మేల్చూరు గిరిజన కాలనీ, గుట్టికాడు ఎస్‌టి కాలనీ, కడగుంట దళితవాడ సమీపంలో పాఠశాల వద్ద వేసవి తాపానికి భూగర్భ జలం అడుగం టి తాగునీటికి ప్రజలు అలమ టిస్తున్నారని ఎంపిపి దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎంపిడివో అరుణ, వైస్ ఎంపిపి వాన పార్వతి, మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

<u>**Format C-1**</u>

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **M BABU S/o Late Munaswamy, R/of 7-25, Venkata Puram Village, B N.R Peta Post, Chittoor Rural Mandal, Chittoor District, Andhra Pradesh.**

Name of political party: **INDIAN NATIONAL CONGRESS PARTY**

(Independent candidates should write Independent" here)

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY (APLA-2024)**

*Name of Constituency: **173 - PUTHALAPATTU CONSTITUENCY**

I, **M. BABU** (Name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending criminal cases

Sl. No.	Name of the Court	Case No.and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Special Mobile magistrate Ongole AP	CC No 99/2017	Trail	U/s 138 and 142
2.	11th ACMM Bangalore Karnataka	CC No 50223/2023	Trail	U/s 420,417, 437
3.	Principle civil Judge & J.M.F.C kolar Karnataka	CC No 368/2017	Trail	U/s 138 of NI ACT
4.	II ACMM Court Bangalore	CC No 242/2023	Trail	U/s 420 ,504,506 R/w section 34 of IPC

(B)Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of Court &date(s)of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
1.	NA	NA	NA
2.	NA	NA	NA
3.	NA	NA	NA
4.	NA	NA	NA

Sd/- M.BABU,

173- Puthalapattu Constituency

పులివెందులలో జగన్

ఓడిపోవడం ఖాయం

ప్రజాశక్తి - వేంపల్లె

మే 13న జరిగే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఓడిపోవడం ఖాయమని పిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా చింతలమడుగుపల్లె, వేంపల్లెలోని పలు ప్రాంతాల్లో తులసిరెడ్డి, వివేకానంద రెడ్డి అల్లుడు రాజశేఖర్ రెడ్డి, పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి ధ్రువకుమార్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ తన సొంత నియోజకవర్గ ప్రజలకు దూరమైనట్లు చెప్పారు. తాడేపల్లి ప్యాలెస్‌లో కూడా నియోజకవర్గ ప్రజలకు దర్శనం లభించలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రకటించిన వ్యవసాయ రుణాలు మాఫీ, మహాలక్ష్మి పథకాలతో ప్రజల నుండి విశేష స్పందన లభిస్తున్నట్లు చెప్పారు. కడప ఎంపీగా పోటీ చేస్తున్న షర్మిల, పులివెందుల అసెంబ్లీకి పోటీ చేస్తున్న ధ్రువకుమార్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, రామకృష్ణ, బాలం సుబ్బరాయుడు, రాజా, సుబ్రమణ్యం, వినయ్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రియల్టర్‌పై హత్యాయత్నం

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లెలో రియల్టర్ శ్రీనివాసులురెడ్డిపై తన సొంత సోదరుడే కొడవలి, కత్తులతో పట్టపగలే నరికి హత్యాయత్నానికి పాల్పడిన పట్టణంలో కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి బాదితుని కుటుంబీకులు కథనం.. స్థానిక పిటిఎం రోడ్డు, ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉంటున్న రియల్టర్ శ్రీనివాసులురెడ్డికి సొంత అన్న, ప్రత్యర్థి అయిన రమణారెడ్డి, అయన కొడుకు మనోజ్ కుమార్‌రెడ్డి లకు ఇంటి విషయమై ఘర్షణ ఉండేదని తెలిపారు. బుధవారం మధ్యాహ్నం ఇంటి ముందు నిలబడి ఉన్న శ్రీనివాసులు రెడ్డిపై రమణా రెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డిలు ఇద్దరూ ఒక్కసారిగా కత్తులు, కొడవళ్ళతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని తెలిపారు. కుప్ప కూలిన శ్రీనివాసులురెడ్డిని స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించి, ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వేలూరు సీఎంసికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై టూటౌన్ పోలీసులు కేసు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపడతామని తెలిపారు.

బ్రాహ్మణులకు ప్రాధాన్యతనివ్వడం హర్షణీయం

ప్రజాశక్తి - వేంపల్లె :

టిడిపి మేనిఫెస్టోలో బ్రాహ్మ ణులకు ప్రాధాన్యతనివ్వడం హర్షణీయమని బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌రావు తెలిపారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్రాహ్మణ కార్పొరేషన్‌తోపాటు వారు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తానని హామీ ఇవ్వడం సంతోషకరమన్నారు. ఆదాయం తక్కువగల దేవాలయాల్లో పని చేసే అర్చ కులకు గౌరవ వేతనం రూ.10 వేలు ఇస్తానని చెప్పడం అభినందనీయమన్నారు. పేద బ్రాహ్మ ణులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబుకు, పవన్‌కల్యాణ్‌కు ప్రసాదరావు కృతజ్ఞతలు తెలిపారు.

డాక్టర్ మధుసూదనరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి - ముద్దనూరు :

మండల నాయకులు, సామాజిక సేవా కార్యకర్త డాక్టర్ కటికరెడ్డి మధుసూదన రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం ఆ యన కుమారుడు కటికరెడ్డి గుణవంతరెడ్డి, కు టుంబ సభ్యులు ఆధ్వర్యంలో వేడుకలు ఘ నంగా నిర్వహించారు. మధుసూసుదనరెడ్డి నివాసం వద్ద ప్రజలు, అభిమానులు, కార్య కర్తలు పెద్ద సంఖ్యలో మధుసూదనరెడ్డి కేక్ కట్ చేశారు. పలువురు ప్రముఖులు, నాయ కులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం:

మండలంలోని అంకాలమ్మ గూడూరులో గురువారం బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామంలో వెలిసిన శ్రీ అంకాలమ్మ అమ్మవారు తిరుణాల సందర్భంగా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పందెంలో గెలుపొందిన ఎడ్ల యజమానులకు మొదటి బహుమతిగా రూ.లక్ష, రెండవ బహుమతిగా రూ.80 వేలు, మూడవ బహుమతిగా రూ.60 వేలు ఇవ్వనున్నట్లు వివరించారు.

ప్రజల ఆస్తులకు రక్షణ కరువు : టిడిపి

కడప అర్బన్ :

వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితే ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు పేర్కొన్నారు. బుధవారం కడప ఎర్రము క్కపల్లిలోని తన స్వగృహంలో డివిజన్‌ఇన్‌ఛారి శ్రీనివాసులు, బాబుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ల

తానే ముఖ్యమంత్రిని అని అహంభావపూరితంగా మాట్లాడి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను జగన్ నాశనం చేశారని పేర్కొన్నారు. ప్రజలు అన్ని రకాల ఆలోచించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును చేయాల్సిన అవసరం ఉందన్నారు. టిడిపి కడప అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి నగరం ప్రజల విశ్వాసాన్ని గౌరవించే నాయకులన్నారు.

ఎన్నికల 'సిరా' చరిత్ర

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో



ఎన్నికల పోలింగ్‌లో ప్రతిఒక్కరి వేలికీ సిరా చుక్క పెడతారు తెలుసు కదా...ఎన్నికల్లో ఓటరు తన ఓటుహక్కు వినియోగించు కున్నాక మళ్లీ ఓటేసి రిగ్గింగ్‌కు పాల్పడకుండా అదో ప్రత్యేక ఏర్పాటు.ఒక్కసారి సిరా గుర్తు వేలిపై పడితే.. కొన్ని వారాల పాటు చెరిగిపోదు. అసలీ సిరా చుక్క వాడకం తొలిసారి ఎప్పుడు మొదలైంది? అది ఎందుకు చెరిగిపోదు? దీని ప్రత్యేకత లేంటి? తదితర వివరాలను పరిశీలిస్తే..

ఈ సిరాను కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్‌కు చెందిన మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిష్ లిమిటెడ్ అనే కంపెనీ తయారుచేస్తుంది. కేంద్ర ప్రభుత్వం 1962లో సిరా ఉత్పత్తి కోసం ఈ కంపెనీకి అనుమతిచ్చింది. నేషనల్ ఫిజికల్ లేబోరేటరీస్ ఫార్ములాతో సిరా ఉత్పత్తి బాధ్యతను ఈ కంపెనీకి అప్పగించారు. అప్పటినుంచి ఇప్పటివరకు దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. ఈ సిరాను సరఫరా చేస్తుంటారు. ఈ సిరాలో 7.25 శాతం సిల్వర్ నైట్రేట్ ఉన్నందున వేసిన వెంటనే చెరిగిపోదు. 2006 ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఓటరు ఎడమ చేతి చూపుడు వేలు గోరు పైభాగం నుంచి కిందివరకు సిరా గుర్తు వేస్తున్నారు. అంతకన్నా ముందువరకు గోరు పైభాగపు చర్మంపైనే వేసేవారు.

1950ల్లోనే పేటెంట్.

అసలు ఓటర్లకు సిరా వేసే విధానం చాలాకాలం పాటు లేదు. 1950లోనే ఈ సిరా పేటెంట్‌ను భారత్‌లోని నేషనల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పొందింది. ఆ తర్వాత సీఎస్ఐఆర్ (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్)కి చెందిన నేషనల్ ఫిజికల్ లాబొరేటరీ ఈ సిరాను అభివద్ధి చేసింది. అనంతరం దీన్ని మైసూర్‌లోని మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిష్ లిమిటెడ్ అనే చిన్న కంపెనీకి ఉత్పత్తికి అనుమతించింది. ఈ కంపెనీని 1937లో మైసూర్ మహారాజు కష్ణరాజ వడియార్ స్థాపించారు. ఈ కంపెనీ భారత్‌లో 1962లో జరిగిన మూడో సార్వత్రిక ఎన్నికల సమయంలో తొలిసారి ఈ సిరాను మైసూరు ప్రాంతంలోనే వాడారు. అప్పటినుంచి దేశవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల పోలింగ్‌లో వాడుతున్నారు.

ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడానికి చాలా ముందుగానే కేంద్ర ఎన్నికల సంఘం మన ఓటర్ల సంఖ్యను పరిగణనలోకి తీసుకొని ఆర్డర్ ఇస్తుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఈసారి దాదాపు 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోబోతున్నారు. దీంతో ఎన్నికల కోసం 30 లక్షల సిరా వయల్స్ అవసరం. దీనికోసం రూ.55 కోట్లు ఖర్చు చేస్తున్నారు. 5 మిల్లీలీటర్ల వయల్ 300 మందికి సరిపోతుందట.

తయారీలో చాలా సీక్రెట్!

ఈ ప్రత్యేక సిరా తయారీ ఫార్ములా చాలా రహస్యంగా ఉంచుతారట. ఎంపీవీఎల్ డైరెక్టర్లకు సైతం తెలియకుండా గోప్యత పాటిస్తారు. ఆ సంస్థలో పనిచేసే ఇద్దరు కెమిస్ట్‌లకు తప్ప ఇంకెవరికీ ఈ తయారీ విధానం తెలియదట. వాళ్ల అందుబాటులో లేని అనివార్య పరిస్థితుల్లో నమ్మకస్తులైన తమ తర్వాత ఉద్యోగులకు మాత్రమే ఈ ఫార్ములాను సదరు కెమిస్ట్‌లు బదిలీ చేస్తారని సమాచారం.

ఇక్కడి సిరా 29 దేశాలకు సరఫరా

దేశీయంగా తయారవుతున్న సిరాకు అంతర్జాతీయంగా చాలా డిమాండ్ ఉంది. మన దేశంలోని అన్ని రాష్ట్రాల ఎన్నికలకు సరఫరా చేయడంతో పాటు 1976 నుంచి మొత్తంగా దాదాపు 29 దేశాలకు ఇక్కడినుంచే ఎగుమతి అవుతోంది. పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్, నేపాల్, మయన్మార్, ఇరాక్, ఇండోనేషియా, లెబనాన్, అల్జీరియా, దక్షిణాఫ్రికా, శ్రీలంక, సూడాన్, సిరియా, టర్కీ, ఈజిప్టు తదితర దేశాల్లో ఎన్నికల సమయంలో ఈ సిరాను వినియోగిస్తున్నారు.

ఎన్నికల విధులను బాధ్యతతో నిర్వర్తించాలి

అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి-రాయచోటి



అధికారులకు సూచనలు ఇస్తున్న అభిషిక్త్ కిషోర్

ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ నోడల్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల సమర్థవంత నిర్వహణపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ నోడల్ అధికారులకు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే13వ తేదీ జరిగే సాధారణ ఎన్నికల పోలింగ్ సంబంధించి నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేసి పోలింగ్ సరళి విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాల వివరాలు ఓటర్ల సంఖ్య తదితర సమాచారం ఎన్నిక అభ్యర్థులకు ఇవ్వాలన్నారు. ఈ ఎన్నికలలో ఎటువంటి సమస్యలు తలెత్తిన సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని అన్నారు.ముఖ్యంగా కో-ఆర్డినేషన్ సెక్షన్ అడ్మినిస్ట్రేషన్ సెక్షన్ చాలా అలర్ట్‌గా ఉండాలి అన్నారు. జిల్లాలో ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వాలని ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వెంటనే వారికి అందజేయాలని సూచించారు. హోమ్ ఓటింగ్ కార్యక్రమంలో ఎటువంటి సమ స్యలు లేకుండా కేటాయించిన అధికారులు బాధ్యతతో పనిచే యాలన్నారు. ఇవిఎం స్ట్రాంగ్ రూముల దగ్గర విద్యుత్ సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇవిఎంలు తరలించే వాహనాలకు జిపిఎస్ సిస్టం తప్పకుండా ఉండేటట్లు చూడాలన్నారు. ఈనెల11న సాయంత్రం 6 గంటల నుంచి ఎన్నికల ప్రచారం ముగుస్తుందని,తర్వాత ఎటువంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్ దృష్టిలో ఉంచుకొని ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎంసిసి నిబంధనలు తప్పక పాటించాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని చెక్ పోస్టు వద్ద సిబ్బంది 24 గంటలు విధులు నిర్వహించి ప్రతి వాహన్నాని క్షుణంగా పరిశీలించాలన్నారు. వాహనాలు తనిఖీ చేసే సమ యంలో తప్పని సరిగా వీడియో కవరేజ్ చేసి డబ్బు, మద్యం ఇతర ఆర్టికల్స్ సీజ్ చేసిన తరువాత వాటిని సంబందిత పోలీస్ స్టేషన్‌లో అందజేసి, వాహన దారులకు రసీదు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనా రాయణ, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



సభా స్థలాన్ని పరిశీలిస్తున్న పులివర్తి నాని

నేడు చంద్రగిరిలో 'హలో లోకేష్'

ప్రజాశక్తి- రామచంద్రాపురం (చంద్రగిరి): టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం చంద్రగిరి మండలం, అగరాల నేషనల్ హైవే పక్కన 'హలో లోకేష్ ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చంద్రగిరి నియోజకవర్గం టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తెలిపారు. సుమారు 10 వేల మంది హాజరుకానున్న ఈ కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని పులివర్తి నాని పేర్కొన్నారు. భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా విద్యావ్యవస్థను తీర్చిదిద్దాలని, యువతకు ఉద్యోగాల కల్పనకు కృషి చేయాలని 'హలో లోకేష్' కార్యక్రమాన్ని నారా లోకేష్ చేపట్టుతున్నట్లు తెలిపారు. యువతీయువకులు భారీ స్థాయిలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పులివర్తి నాని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త వెంకటరమణ, వి సుబ్రహ్మణ్యం నాయుడు, ఎస్ గౌస్ బాషా, సతీష్ నాయుడు. హేమంబంధర్ రావు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

ఆదరించండి.. అభివృద్ధి చేస్తాం..
మాజీ మంత్రి పరసా రత్నం

ప్రజాశక్తి -దొరవారిసత్రం : 'మీ ఇంటి ఆడపడుచుగా మీ ముందుకు వచ్చింది. మీ విలువైన ఓట్లు వేసి గెలిపించాలని కోరుతోంది.. ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపుతారని టిడిపి కూటమి అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీని గెలిపించాలని మాజీ మంత్రి పరసా వెంకటరత్నం ఓటర్లను అభ్యర్థించారు. నెలవల విజయశ్రీ తో కలసి మండలంలోని మినమలమూడి, తొగరాముడి, మీజూరు, కొక్కుపల్లి వారికండ్రిగ గ్రామాల్లో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మీ గ్రామాల అభివృద్ధి చెందాలంటే టిడిపిని గెలిపించాలని కోరారు. ఆరు గ్యారెంటీ పథకాలు అమలు నోచు కోవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్ర మంలో ఆ పార్టీ మండల కన్వీనర్ వేమసాని శ్రీనివాస్ నాయుడు, మాజీ అధ్యక్షులు పామంజి శ్రీనివాసులు, ఎస్‌సి సెల్ అధ్యక్షులు గోను జకరయ్య, మాజీ జెడ్పిటిసి ముప్పాళ్ళ శ్రీహరి రెడ్డి, మైనారిటీ సెల్ షబ్బీర్, కిషోర్ నాయుడు, మిన మలమూడి మాజీ సర్పంచి శ్రీనివాసులురెడ్డి, సుబ్రహ్మణ్యం నాయుడు, బీసీ విభాగం నాయకులు వంకాసుధాకర్ యాద వ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిటిడి ఈవో ధర్మారెడ్డి

ప్రపంచ వేద విజ్ఞాన కేంద్రంగా ఎస్‌వియూ : ఎవి ధర్మారెడ్డి

ప్రజాశక్తి - క్యాంపస్ : వేదాలు విజ్ఞాన భాండాగారాలని, ఆధునిక మానవ సమాజం శాంతి సౌఖ్యాలతో జీవించడానికి వేదాలు, ఆధునిక శాస్త్రాలను మిళితం చేయాల్సిన అవసరం ఉందని, ప్రపంచ వేద విజ్ఞాన కేంద్రంగా ఎస్వీ వేద విశ్వవిద్యాలయం పెంపొందాలని టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం, భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, భారతీయ విజ్ఞాన వ్యవస్థల విభాగం సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలో బుధవారం ప్రారంభమైన నాలుగు రోజుల విశ్వ వైదిక విజ్ఞాన సమ్మేళనంలో ఈవో ముఖ్య అతిథిగా ప్రారంభోప న్యాసం చేశారు. తిరుపతి ఐఐటి డైరెక్టర్ ప్రొ. సత్యనారాయణ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ రాధాగోవింద త్రిపాఠి, డీన్‌లు ఆచార్య వెంకట సుబ్రహ్మణ్య శర్మ, ఆచార్య ఫణి యజ్ఞేశ్వరయాజులు, కార్యక్రమ కో-ఆర్డినేటర్ తారకరామశర్మ, ఇతర పండితులు, అధ్యాపకులు, విద్యార్థులు, ఆహ్వానితులు పాల్గొన్నారు.

సిద్ధారెడ్డి జనార్ధన్ రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ సిద్ధారెడ్డి జనార్ధన్ రెడ్డి సేవలు తమకు, అందరికీ స్ఫూర్తి దాయకంగా నిలిచాయని ఆయన జ్ఞాపకార్థం మూడో వర్ధంతి సందర్భంగా సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మాజీ రోటరీ క్లబ్ వెస్ట్ ప్రెసిడెంట్ ధనుంజయ రెడ్డి తెలిపారు. బుధవారం సిద్ధారెడ్డి జనార్ధన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ రోటరీ క్లబ్ వెస్ట్ ప్రసిడెంట్ , సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం సభ్యుడు ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ సిద్ధారెడ్డి జనార్ధన్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన ప్రారంభించిన సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగిస్తున్నామని అందుకు ఆయన కుటుంబ సభ్యులు అందిస్తున్న సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. సిద్ధారెడ్డి జనార్ధన్ రెడ్డి అన్ని రంగాలను ప్రోత్సహిస్తూ ఆర్థికంగా వారికి అండగా నిలిచిన వ్యక్తి అని, ఆయన సిద్ధాంతాలకు అనుగుణంగా తాము నడుచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింహపురి రెడ్డి, సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు .



చికిత్స పొందుతున్న బాలికలు

పులివర్తి నాని ప్రచారం

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: రానున్న ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గంలో విజయం సాధిస్తామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పేర్కొన్నారు. యర్రావారిపాళెం మండ లంలో బుధవారం నిర్వహించిన టిడిపి కూటమి అభ్యర్థులు బహిరంగ ముగింపు సభలో పులివర్తి నాని మాట్లాడుతూ మండలంలో ఇద్దరు వైసిపి నాయకులు టిడిపి కార్యకర్తలను 'పార్టీ మారితే పింఛన్లు తో పాటు ప్రభుత్వం ఇచ్చే పథకాలు రానియకుండా చేస్తాం..' అని బెదిరిస్తున్నారన్నారు. సర్పంచు లుగా ఎంపీపీ గా రెండున్నర సంవత్సరం అధికారంలో ఉంటామని ఓటర్లను బెదిరిస్తున్నారని నాని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో సూపర్ సిక్స్ మేనిఫెస్టో పథకాలతో విద్యార్థులకు, మహిళలకు, రైతులకు, మంచి భవిష్యత్తు ఉండి అభివృద్ధిలోకి తీసుకొస్తుందన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇసుక, ఎర్రచందనం, ఎర్ర మట్టి మఠం భూములతో సహా స్వాహా చేసి నియోజకవర్గంలో స్వీట్ బాక్సులు, కుక్కర్లు , గడియారాలు, చీరలు ఇచ్చి ఓటర్లను మభ్యపెడుతు న్నారన్నారు. తాము గెలిస్తే తలకోనలో పుష్కరిణి ఏర్పాటు చేసి మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రత్యేక నిధులు కేటాయించి తలకోనను పర్యాటక కేంద్రంగా తీర్చు దిద్దుతామన్నారు. చిన్నగొట్టిగల్లు నుండి ఉస్తి కాయల పెంట రోడ్డు వరకు డబుల్ రోడ్డు ను నిర్మిస్తామని పేర్కొన్నారు. చిత్తూరు ఎంపీ అభ్యర్థి ప్రసాద్ మాట్లాడుతూ మండలానికి అవసరమైన పరిశ్రమలు, నీటి ప్రాజెక్టులు వంతెనలు, రైతులు అభివృద్ధికి నీటి ఎద్దడి లేకుండా తలకోన నీటిని నిలువ ఉంచడానికి సప్లై చానల్స్ కు ప్రత్యేక నిధులు కేటాయించి రైతులను ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కూటమి కార్యకర్తలు హాజరయ్యారు.

గాలి భానుప్రకాష్ ప్రచారం

పుత్తూరు టౌన్ : అవినీతి, అక్రమాలు, దోపిడి దారుల నుండి కాపాడుకుందామని నగరి నియోజక వర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. పుత్తూరు, రూరల్ కనకంపాలెం, ఉత్తరపు కండ్రిగ, గొలకండ్రిగ, పరమేశ్వర మంగళం, వేపగుంట, కైలాసపురం, కృష్ణసముద్రం గ్రామాలలో బుధవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య, రూరల్ అధ్యక్షులు కార్యదర్శులు రవికుమార్ బాలాజీ, ఎలుమలై అమ్ములు, పరశురాం, సుధా రాయల్, బుజ్జి బాబు, సీనియర్ నాయకులు భూపాల్, టిడిపి నాయకులు మహిళలు పాల్గొన్నారు.

వలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - ఓజిలి : ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు మద్దతుగా వాలంటీర్లు ముక్కుముడిగా రాజీనామా చేశారు. మండల పరిధిలోని రాచపాలెం గ్రామానికి చెందిన ఏడుగురు బరవోలు శ్రీనివాసులు, తుపాకుల వెంకటరమణయ్య, పండ్లూరు రాజేశ్వరి, మంగళాపూరి నిర్మల, సెగ్గి సుజన, బరావోలు మమత ,బారావోలు అనుష వాలంటీర్లు రాజీనామా పత్రాన్ని ఎంపీడీవో శ్రీనివాస్ కు సమర్పించారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్యను గెలిపించుకోవాలనే ఆశయంతో మేము సిద్ధమంటూ వాలంటీర్లు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి కూటమి నాయకులు

తిరుమల క్షురకులకు టైం స్కేల్ అమలు చేయాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుమల కళ్యాణ కట్టలో పనిచేస్తున్న క్షురకులకు టైం స్కేల్ అమలు చేస్తామని బోర్డు నిర్ణయించినా ఇప్పటి వరకు ఎందుకు అమలు చేయలేదని కూటమి పార్టీల నాయకులు ప్రశ్నించారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మీడియాతో మాట్లాడుతూ కేఓడి పేరుతో 49 మందిని విధుల నుండి బయటకు పంపారని, వెంటనే వారందరినీ విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ ఉద్యమాలు చేసిన యానాదయ్య నేడు తిరుమలలో పీస్ రేట్ పద్ధతిలో పనిచేస్తున్న వారికి టైం స్కేల్ అమలు చేయకపోవడంపై యానాదయ్య ఎందుకు స్పందించలేదని అన్నా అనిత యాదవ్ ప్రశ్నించారు. వెనుకబడిన వర్గాలపై చిన్న చూపు తగ్గదని, వెంటనే తొలగించిన క్షురకులను విధుల్లోకి తీసుకొని టైం స్కేల్ బోర్డు నిర్ణయాన్ని అమలు చేయాలని కిరణ్ రాయల్, నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాజారెడ్డి, రాజేష్ ఆచారి పాల్గొన్నారు.

కార్మిక నాయకుడు గోపాల్ రెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి - ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: పట్టణంలోని స్థానిక. పయనీర్ స్పిన్నింగ్ మిల్ లో ఆవరణవణలో మే డే ను పురస్కరించుకొని. కీర్తిశేషులు కార్మిక నాయకులు ఎం గోపాల్ రెడ్డి కి ఆయన కుమారుడు భరత్ రెడ్డి అధ్యక్షతన సంతాపం తెలిపి కార్మికులతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా పుత్తూరు మున్సిపల్ వైస్ ఛైర్మన్ జయప్రకాష్. కేటీ ప్రసాద్. సుదర్శన, కార్మికులందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి తనయుడు భరత్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి కార్మికుల సమస్యల కోసమే ఎల్లవేళలా పోరాటాలు చేసి జైలు పాలై కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కార్మికుల కోసమే తమ జీవితాలను కార్మికులకు త్యాగం చేశారని అన్నారు. ఏ ఘనంగా సంతాపం వ్యక్తం చేయడమైనది ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

ఎండవేడికి అప్రమత్తంగా వుండాలి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దివాకర్

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: ఈ సంవత్స రం ఇప్పటికీ 45 డిగ్రీల కన్నా ఎక్కువ వేడి నమోదవుతున్న కారణంగా ప్రజలు అప్ర మత్తంగా వుండాలని బిఎన్ కండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు దివాకర్, డిఎన్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం వారు ఎండ వేడిమిపై తీసుకోవాల్సిన జాగ్రత్త లపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లా డుతూ ఈ ఎండలకి ఎవరూ అనవసరంగా బయటకు తిరగవద్దని, పిల్లలు ఎండల్లో ఆడుకోనివ్వద్దని తెలిపారు. ఉపాధి కూలీలు ఉదయం 6 నుండి 10 గంటల లోపల పని ముగించుకోవాలని సూచించారు. ఈ మూడు గంటలు తప్ప మంచి ఎండలో పనిచేయ కూడదన్నారు. ఎండలో అనసరంగా ఎవరూ వెళ్ల వద్దని అలా వెళ్లాల్సి వ స్తే తలకి గుడ్డ చుట్టుకోవాలని, కాటన్ దుస్తులు ధరించాలని వదులుగా ఉండే దుస్తులు ధరించా లని, గంట గంటకూ నీరు తాగుతూ ఉండాలని, కొబ్బరి నీరు, నిమ్మరసం నీరు, ఓఆర్ఎస్ ద్రావణం తాగాలని సూచించారు. శరీరంలోని నీరు, లవణం ఈ ఎండకు ఆవిరైపో వడం వల్ల వడదెబ్బ తగిలి ప్రాణాపాయ స్థితికి రావచ్చని హెచ్చరించారు. ఈ పరిస్థితిని అధిగమిం చాలంటే ద్రవ రూపంలో వున్న గంజినీరు, పండ్ల రసాలు, మజ్జిగ, కొబ్బరి నీరు తీసుకో వాలన్నా రు. ప్రతి ఆశా కార్యకర్త, ఏఎన్ఎం దగ్గర, అంగన్ వాడీల వద్ద, ప్రైమరీ హెల్త్ సెంటర్ లోనూ, విలేజ్ హెల్త్ సెంటర్ లోనూ ఓఆర్ఎస్ ప్యాకెట్లు విరివిగా ఉచితంగా లభిస్తాయని తెలిపారు. ఒక లీటరు నీటిలో ఒక ఓఆర్ఎస్ ప్యాకెట్ పౌడర్ కలిపి రోజంతా 24 గంటలో తాగుతూ ఉండాలని ఎండకు తిరగకుండా వీలైనంత వరకు ఇంటి దగ్గర నుండి వారి కార్యక్రమాలు నిర్వహించాలని డాక్టర్ దివాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపరు వైజర్ వెంకటేశ్వర్లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
గురువారం 2 మే 2024

● ఉద్యోగ కార్మికుల్లో ఉత్సాహం
● వాడవాడలా మేడే వేడుకలు



'ప్రజాశక్తి - తిరుపతి జిల్లా యంత్రాంగం

మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులను కాపాడుకుంటామని, మరిన్ని పోరాటాలు ఉధృతంగా చేయాల్సిన రోజులు వచ్చాయని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం అన్నారు. తిరుపతి సిఐటియు జిల్లా కార్యాలయం వద్ద అరుణ పతాకాన్ని సీనియర్ నేత అవనిగడ్డ వీరవర్మ ఎగురవేశారు. బిజెపి అధికారంలోకి వచ్చాక దేశవ్యాప్తంగా హక్కుల హననం జరుగుతోందని, మతాల మధ్య విద్వేషాలు పెంచడానికి పథకం ప్రకారం కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ అమలు కాలేదని, రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారన్నారు. విభజన హామీలు అమలు కాలేదన్నారు. టిడిపి, వైసిపిలు ఒకరికొకరు ప్రత్యామ్నాయం కాదని ప్రజలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు మాధవ్, వేణుగోపాల్, గంగులప్ప, రవి, ముత్తు, సూరి పాల్గొన్నారు. స్విమ్స్, రుయా ఆస్పత్రుల వద్ద యూనియన్ అధ్యక్షులు రవి ఎగురవేశారు. తుడా కార్యాలయం వద్ద హాకర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. బిటిఆర్‌లో కాలనీలో ఎర్రజెండా రెపరెపలాడాయి. నిమ్మనపల్లి మునిరత్నం, చల్లా చిన వెంకటయ్య, మోదిన్, ఆర్.శ్రీనివాసులు, రాధాక్రిష్ణ పాల్గొన్నారు. రాస్ వృద్ధాశ్రమంలో అఖిల భారతీయ భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

వెంకటగిరిలో.. కార్మిక హక్కుల రక్షణకై ఉద్యమించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, వెంకటగిరి నగర ప్రధాన కార్యదర్శి వడ్డిపల్లి చెంగయ్య ఉద్ఘాటించారు. వెంకటగిరి మున్సిపల్ కార్యాలయం వద్ద, అంగన్‌వాడీ ఐసిడిఎస్ కార్యాలయం, పేట్లూరు పోరాట కేంద్రంలో జెండాలను ఎగురవేశారు. అనంతరం వెంకటగిరి తహశీల్దార్ కార్యాలయంలో బహిరంగసభ జరిగింది. బాలాయపల్లి మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు గజ్జల రాజగోపాల్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేశారు. సంపూర్ణమ్మ, నాగభూషణం, గిరిజమ్మ, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్‌లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్, శంకు స్టాండ్ వద్ద, ఆర్టీసీ బస్టాండ్, పెట్రోల్ బంక్, ఏడు ఆటోస్టాండ్ల దగ్గర తోరణాలు కట్టి జెండాలు ఎగురవేశారు. ఎల్ఐసి యూనియన్ ఆధ్వర్యంలో జరిగింది. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, డివిజన్ నాయకులు వెంకటేష్, యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, ఎల్ఐసి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు దస్తగిరి, లక్ష్మణకుమార్ పాల్గొన్నారు. ఎఐటియుసి జిల్లా సమితి సభ్యులు డి.మహేష్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఎనిమిది గంటల పనిదినం పోరాటాల ఫలితమేనని ఉద్ఘాటించారు.

సత్యవేడులో.. మండలంలోని మదనంబేడు గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం బస్టాండ్ వద్ద, సత్యవేడు హెడ్‌క్వార్టర్స్‌లో శ్రీశ్రీ సరస్వతి ఆటో యూనియన్ మెయిన్ బస్టాండ్ వద్ద, సదాలమ్మ ఆటో కార్మిక సంఘం శ్రీకాళహస్తి బస్టాండ్ వద్ద జెండాలను ఎగురవేశారు. డివిజన్ కార్యదర్శి ఎం.రమేష్ పాల్గొన్నారు. శ్రీసిటీలో అనేక పరిశ్రమలు నెలకొన్నాయని, అయితే కార్మికులకు ఎలాంటి ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత, పనికి తగ్గ వేతనం, 8 గంటల పని విధానం లేదన్నారుర. స్త్రీలకు వేతన విషయంలోనూ వివక్ష కొనసాగుతోందన్నారు. మునస్వామి, సుబ్రమణం, శేఖర్, హరి పాల్గొన్నారు. నాగలాపురంలో మండల కార్యదర్శి ఆర్.మురగేషన్, ఆటో యూనియన్ అధ్యక్షులు కె.సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. వరదయ్యపాలెంలో సిఐటియు నాయకులు ధనంజయులు ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేశారు.

కెవిబిపురంలో.. ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ ఆధ్వర్యంలో మేడే జరిగింది. పెట్టుబడిదారులకు అనుకూలంగా లేబర్ కోడ్లను కుదించారన్నారు. నాగలాపురం నాగరాజు, రాజేశ్వరి పాల్గొన్నారు.

ఏర్పేడులో.. పాపానాయుడుపేట, ఏర్పేడు గ్రామాల్లో సిఐటియు నాయకులు కరీముల్లా ఆధ్వర్యంలో జెండావిష్కరణ జరిగింది. రాంబాబు, వెంకటేశ్వరరావు, గిరి పాల్గొన్నారు.

గూడూరులో...నాయకులు పుట్టా శంకరయ్య ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. అనంతరం కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు. మార్కెట్ సెంటర్‌లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బివి రమణయ్య జెండావిష్కరణ చేశారు. రెండో పట్టణ పరిధిలోని మాలవ్యనగర్ సెంటర్‌లో జెండావిష్కరణ చేశారు. జోగి శివకుమార్, రఫి, మునిరాజా, పామంజి మణి పాల్గొన్నారు.

బిఎన్ కండ్రిగలో సిపిఎం నాయకులు నలుగురి రమణయ్య బస్టాండ్ వద్ద జెండావిష్కరణ చేశారు. బాలగురవయ్య, జెకె రమణయ్య, తిరుపాలు, గురవయ్య పాల్గొన్నారు.శ్రామికవర్గ చైతన్యానికి ప్రతిరూపం మేడే అని సిపిఐ నాయకులు కత్తి ధర్మయ్య అన్నారు.

పాకాలలో.. ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో సిఐటియు సీనియర్ నాయకులు మధుసూదన్‌రావు జెండావిష్కరణ చేశారు.

నారాయణవనంలో రైతుసంఘం అధ్యక్షులు దాసరి జనార్ధన్, సిపిఎం మండల అధ్యక్షులు మునిశంకర్ ఆధ్వర్యంలో జరిగింది.

నాయుడుపేటలో సిఐటియు నాయకులు శివకవి ముకుంద ఆధ్వర్యంలో జరిగింది. యుటిఎఫ్ మాజీ నాయకులు రాజశేఖర్‌రెడ్డి జెండావిష్కరణ చేశారు. చాపల వెంకటేశ్వర్లు, రాజశేఖర్‌రెడ్డి, పద్మమ్మ, సుబ్బారావు పాల్గొన్నారు.



వెంకటగిరిలో మేడే సభలో మాట్లాడుతున్న వి. నాగరాజు


చిత్తూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట మాట్లాడుతున్న సిఐటియు నాయకులు వి. గంగరాజు

మేడే స్ఫూర్తితో ఐక్యపోరాటాలకు సిద్ధంకండి : సిఐటియు

ప్రజాశక్తి- చిత్తూరు జిల్లా, యంత్రాంగం

చిత్తూరు అర్బన్: చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో అనేక పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను నేటి పాలకులు వాటిని అమలు చేయడంలో చిత్తశుద్ధి లేదన్నారు. కార్మికుల పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ఆచరణలో మేడే పోరాటం రుజువైందని ఆ స్ఫూర్తితోనే ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు యూనియన్లు ఏర్పాటు చేసుకొని పోరాటం చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. కార్మికుల మధ్య చిచ్చు పెడుతూ మతోన్మాతాన్ని రెచ్చగొడుతూ కార్మికుల మధ్య ఐక్యతను చెడగొడుతున్నారని దానిని తిప్పకొట్టాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సురేంద్రన్ మాట్లాడుతూ మేడే సందర్భంగా దేశవ్యాప్తంగా సిఐటియు కార్మికుల దగ్గర మేడే ప్రతిజ్ఞ చేస్తున్నదని తెలిపారు. 2024 లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక జాతి వ్యతిరేక బిజెపిని ఓడించాలని కార్మిక వర్గానికి పిలుపు ఇచ్చారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధానకార్యదర్శి విజయ్ కుమార్, నాయకులు లోకనాథం, సుబ్రహ్మణ్యం, సాయి భూపతి పాల్గొన్నారు. అలాగే గిరింపేటలో విద్యుత్, హమాలీ కార్మికులు ఘనంగా మేడే నిర్వహించారు. దుర్గానగర్ కాలనీ, సంతపేటలో ఆటో కార్మికులు, పెయింటర్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే జరిగింది. సిఐటియు జిల్లా కార్యాలయం వద్ద ఉదయం మేడే జెండాను ఆవిష్కరణ చేశారు. సిఐటియు నాయకులు దాసు, జవహర్, ఆనంద్, రాజా, యూనియన్ అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు మైఖేల్, నవీన్, ప్రధాన కార్యదర్శి దినేష్, కోశాధికారి రవి పాల్గొన్నారు.

ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా నగరిలోని టవర్ క్లాక్ సెంటర్, సత్రవాడలో సీఐటీయూ జెండా నాయకులు, అంగన్వాడీ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఆవిష్కరించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పెరుమాళ్, జగదీష్, షణ్ముగం, గణపతి, కాలతి, విశ్వనాథన్, కందన్ నారాయణస్వామి, అంగన్వాడీ నాయకులు పంచవర్ణం, ధనకోటి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురం: గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని ఎస్ఆర్ పురం మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట వాణిజ్యకూడలిలో అంబేద్కర్ ఆటో యూనియన్, మహాత్మా గాంధీ ఆటో యూనియన్, సిఐటియు నాయకులు మే డేను ఘనంగా నిర్వహించారు. నాయకులు కుట్టి, మురుగేష్, లక్ష్మయ్య, రాజేంద్ర, వేణుచారి, ఎలుమలై, తవముని, బాబు, కిరణ్ పాల్గొన్నారు. అలాగే బంగారుపాళ్యంలో జిల్లా భవన నిర్మాణ కార్మికుల అధ్యక్షులు బంగారు మురళి ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరించారు. పొన్ను మని, సుబ్రహ్మణ్యం, బాలాజీ, కన్నయ్య, పొన్ను రాజ్ పాల్గొన్నారు.

పలమనేరు: మండలంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మేడే సందర్భంగా సిఐటియు జెండాను సిఐటియు జిల్లా నాయకులు గిరిధర్ గుప్తా, ఓబుల్ రాజు ఆవిష్కరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి హంగేరి ఓబుల్ రాజు మాట్లాడుతూ కార్మికుల పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ఆచరణలో మేడే పోరాటం రుజువైందని ఆ స్ఫూర్తితోనే ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు యూనియన్లు ఏర్పాటు చేసుకొని పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఐద్వా మహిళా శాఖ కార్యదర్శి భువనేశ్వరి మాట్లాడుతూ ఈ 10 సంవత్సరాల కాలంలో మహిళలపై లైంగిక దాడులు ఎక్కువైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని కార్మిక మహిళా సంఘాలు అందరూ ఐక్యంగా పోరాడి మహిళలకు న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. మిడ్ డే మీల్స్ జిల్లా కార్యదర్శి వరలక్ష్మి, హమాలీ యూనియన్ కార్యదర్శి జయశంకర్, బిల్డింగ్ కార్యదర్శి రాజా, సుధాకర్, భారతి, అనసూయ, పద్మమ్మ, శ్రీరామయ్య, లక్ష్మయ్య, జయంతి, ధనమ్మ, సరోజమ్మ, హారతి పాల్గొన్నారు.


బాలాయపల్లిలో..


ఏర్పేడులో..


గూడూరులో..


కెవిబిపురంలో..


నాయుడుపేటలో..


బంగారుపాళ్యంలో..


నగరిలో..


ఎస్ఆర్‌పురంలో..


బిఎన్ కండ్రిగలో..



పలమనేరులో..


పాకాలలో..


తిరుపతి బిటిఆర్ కాలనీలో..



పుత్తూరులో..


పిచ్చాటూరులో..


శ్రీకాళహస్తిలో..

టీడీపీతోనే పేద వర్గాలకు మేలు: అమరనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-గంగవరం: టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే పేద వర్గాలకు మేలు జరుగుతుందని మాజీ మంత్రి, పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థి అమరనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంచుతూ సైకిల్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కూటమి ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని స్పష్టం చేశారు. ఓటర్లు ఆలోచన చేసి టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఆశీర్వదించాలని కోరారు.

టీడీపీలో చేరిక..

వైసీపీను వీడి పలువురు మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వికోట మండలం బాలేంద్రపల్లి, ముమ్మిడెర్లపల్లికి చెందిన క్రియాశీలక నాయకులు ప్రభాకర్, కవితలు, గణేష్, భాస్కర్, శంకర్, మణి, వంశీ, యశ్వంత్, సాగర్, తేజకుమార్ తదితరులు టీడీపీలో చేరారు. వీరికి మాజీ మంత్రి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

పెద్దపంజాణీలో రేణుకారెడ్డి ప్రచారం

పెద్దపంజాణి మండలం కొలత్తూరు పంచాయతీ నేలపల్లిలో మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి సతీమణి రేణుకారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. టీడీపీ మ్యానిఫెస్టోను వివరించారు.



వ్యర్థాలు తొలగించారు.. మొక్కలు నాటారు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: వ్యర్థాలతో నిండిన ప్రాంతాన్ని శుభ్రపరచిన నగర పాలక అధికారులు పచ్చని మొక్కలు నాటారు. కొంగారెడ్డిపల్లి పూల మార్కెట్ వద్ద వ్యర్థాలను ఇష్టారాజ్యంగా పడేస్తుండడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. దీంతో నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఆదేశాల మేరకు పూల మార్కెట్ వద్దనున్న ప్రాంతంలో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణకు నగరపాలక అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా బుధవారం సదరు ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రపరిచి మొక్కలు నాటారు. మొక్కలకు రక్షణగా కంచె ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంహెచ్‌వో డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ.. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వ్యర్థాలను ఇష్టారాజ్యాంగ పడేయకుండా తడి, పొడిగా వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరసింహ, వార్డు పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.



రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తామని ఇండియా ఫోరమ్ శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన పట్టణంలోని బంగారమ్మ కాలనీ, కైలాస నగర్ కాలనీలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ఎన్నికల గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు అందించి హస్తం గుర్తుకు ఓట్లు వేసి అభివృద్ధికి చోటు కల్పించాలని అభ్యర్థించారు.

సంక్షేమానికి అధికారమిద్దాం..

ఇంటింటా ఎన్నికల ప్రచారంలో నేతలు...

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

సంక్షేమానికి అధికారం ఇవ్వాలని గురజాల ప్రతిమ పిలుపునిచ్చారు. ఈ మేరకు చిత్తూరు నగరంలో బుధవారం 10, 39, 29, 20 డివిజన్లో పరిధిలోని బీవీ రెడ్డి కాలనీ, పీహెచ్ వాడ, మిట్టూరు, ఇరువారంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ సతీమణి గురజాల ప్రతిమ ఉమ్మడి పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 39వ డివిజన్ పరిధిలోని పీహెచ్ వాడలో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, తనయుడు సీకే సాయి కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ రాణి, మాజీ కౌన్సిలర్ పుష్పలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.


పలమనేరు..
అభ్యర్థుల జోరు.!

● బరిలో 14 మంది ● పోటాపోటీగా వైసీపీ, టీడీపీ

ప్రజాశక్తి-వి కోట: ఎన్నికలకు ప్రధాన ఘట్టం నామినేషన్లు ఉపసంహరణ అనంతరం పలమనేరు అసెంబ్లీ నియోజక వర్గానికి బరిలో 14 మంది పోటీలో నిలిచారు. పలమనేరు నియోజకవర్గం 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి వెంకటే గౌడ తొలి ప్రయత్నం లోనే మాజీ మంత్రి అమరనాథ రెడ్డిపై దాదాపు 32వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గతంలో ఇదే నియోజకవర్గంలో అమర్నాథరెడ్డి టిడిపి అభ్యర్థిగా 2009లో కాంగ్రెస్ అభ్యర్థి రెడ్డప్ప రెడ్డి పైన, 2014లో వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి టిడిపి అభ్యర్థి ఆర్‌వి.సుభాష్ చంద్రబోస్‌పై గెలిచి అనంతరం పార్టీ మారి టిడిపిలో చేరి మంత్రిగా పనిచేశారు. 2019లో వెంకటే గౌడపై పోటీ చేసి ఓటమి చెందారు. ప్రస్తుతం 2024లో మరలా ఇరువురు ప్రధానపార్టీల తరఫున పోటీ చేస్తున్నారు. వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ తరపున శివశంకర్, బీఎస్పీ తరుపున శోభ నాయుడు, వీసీకే పార్టీ తరపున వినోద్‌కుమార్‌లు మొదటసారి పోటీ పడుతున్నారు. వీరితోపాటు వీ కోటకు చెందిన టిడిపి మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎల్.దామోదర్ నాయుడు ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నారు. అదేవిధంగా వీకోటకు చెందిన అమర్నాథ్‌రెడ్డి, పలమనేరు మండలానికి చెందిన అరుణ్ కుమార్‌తో పాటు బైరెడ్డిపల్లి మండలానికి చెందిన అమర్నాథ్ రెడ్డి, అలసపుర సుబ్రహ్మణ్యం, ఉమామహేశ్వర్ రెడ్డి, పవిత్ర కావలి, బాష, బొమ్మనపల్లి లక్ష్మన్నలు బరిలో నిలిచారు. ప్రధాన రాజకీయపార్టీలు ఎన్నికల దగ్గర పడుతున్న తరుణంలో ప్రచారాలు జోరు పెంచాయి. అధికార వైసీపీకి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీలో ఉన్న శివశంకర్‌తో పాటు బీఎస్పీ, వీసీకే పార్టీల అభ్యర్థులు, ప్రధాన ప్రతిపక్షం టిడిపికి ఇండిపెండెంట్ అభ్యర్థులు, పార్టీ ఫిరాయింపుదారులు తమ ఓటు బ్యాంకుకు గండి కొడతారేమోనని ఆందోళన చెందుతున్నారు.


టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమర్నాథ్ రెడ్డి


వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటే గౌడ


కాంగ్రెస్ బి.శివశంకర్


బిఎస్‌పి శోభ నాయుడు


విసికె పార్టీ వినోద్‌కుమార్

పేదల అభివృద్ధే
మా అజెండా: నారాయణస్వామి



ప్రజాశక్తి-వెదురుకుప్పం: పేద ప్రజల అభివృద్ధే తమ అజె ండా అని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. బుధవారం మండలంలోని బొమ్మయ్యపల్లి పంచాయతీ దేవళంపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి రోడ్ షో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, తాను పుట్టుకతోనే కమ్యూనిస్టు భావాలు కలిగిన వాళ్లమని వాఖ్యానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పెన్నిధి అన్నారు. పేదలకు మంచి జరగాలంటే మళ్లీ వైసీపీ అధికారంలోకి రావాలన్నారు. మరో సారి ఆశీర్వదించి ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా కృపాలక్ష్మిని, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిక

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని చౌడిరెడ్డిపల్లి పంచాయతీకి చెందిన పలువురు టీడీపీని వీడి వైసీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకటేగౌడ మాట్లాడుతూ మరో సారి ఫ్యాను గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

ప్రతి గడపకూ
సంక్షేమం చేకూరింది: కుమార్‌రాజా



వైసీపీలో చేరిన పలువురు గ్రామస్తులు

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు అందాయని, మరో సారి వైసీపీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతుందని రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా అన్నారు. బుధవారం బంగారుపాళ్యం మండలంలోని మొగిలివారిపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా సునీల్‌కుమార్‌ని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి సోమశేఖర్, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, కో-ఆప్షన్ నెంబర్ ఫిరోజ్ అహ్మద్, సింగల్ విండో చైర్మన్ దత్తరెడ్డి, ఏఎంసి ఉపాధ్యక్షులు సర్దార్, సర్పంచ్ కావలి శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ అన్నా మల్ల రెడ్డి దొరస్వామి పాల్గొన్నారు.

టీడీపీని గెలిపించండి: మాజీ ఎంపీపీ

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అందరికీ మేలు జరుగుతుందని మాజీ ఎంపీపీ డాక్టర్ కృష్ణవేణి జయకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని చప్పిడిపల్లి పంచాయతీ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో తిప్పారెడ్డి, సుబ్రమనిశెట్టి, మునెప్ప, చెన్నారెడ్డి, తిప్పరెడ్డి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన ముఖ్యం
-న్యాయమూర్తి ఉమర్ ఫరూఖ్

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

భారత రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ముఖ్య మని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, స్థానిక న్యాయ మూర్తి ఉమర్ ఫరూక్ తెలిపారు. బుధ వారం స్థానిక టిఎన్ వెంకటసుబ్బారెడ్డి మెమోరి యల్ ప్రభుత్వ ఐటిఐలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులపై అవగాహన ఉన్నప్పుడే హక్కులను సాధిం చుకోగలరని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు కూడా తమ హక్కులపై అవగాహన పెంచుకొని హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, గురుప్రసాద్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

అభివృద్ధి శూన్యం :'నల్లారి'

ప్రజాశక్తి-పీలేరు

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని పీలేరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని జాండ్ల, తలుపుల, మేళ్లచెరువు పంచాయతీల్లో చేపట్టిన బాబుష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గాన్ని వైసిపి నాయకులు భూ కబ్జాలు, ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియాల అడ్డాగా మార్చారని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా అభివృద్ధి పడకేసిందని విమర్శించారు. పదేళ్ల క్రితం నల్లారి కుటుంబం చేసిన అభివృద్ధి తప్ప కొత్తగా చేసిందేమీ లేదని అన్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వస్తారే తప్ప గ్రామాల్లో మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలు పట్టించుకోరని ఆరోపించారు. గ్రామాల్లో ప్రజలు ఇప్పటికైనా మేల్కొని మద్యం, రంగురంగుల చీరలు, డబ్బుకు ఆశ పడితే గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితులు ఘోరంగా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అవినీతి లేని పాలన కోసం టిడిపికి అండగా నిలిచి గెలిపించాలని కోరారు.

'చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి'



ఇంటింటి ప్రచారంలో టీడీపీ నాయకులు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: చంద్రబాబుతోనే రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి జరుగుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు స్వామిదాస్, పాతపాళ్యం సర్పంచ్ కృష్ణమ నాయుడులు అన్నారు. మండలంలోని ఆంబోదరపల్లి, తిరివిదికుప్పం, పాతపాల్యం పంచాయతీలలో బుధవారం 'బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ'. 'మన ఇంటికి మన థామస్' కార్యక్రమాన్ని చేపట్టారు. టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. సైకిల్‌కి ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు నిధి, శ్రీధర్ యాదవ్, దేవా సుందరం, వెంకటేష్, రాంబాబు రెడ్డి, లోకనాథ్, కార్తీక్, రవి, లోకేష్ నాయుడు, నియాజ్‌అలీ, శేఖర్‌శెట్టి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయవృత్తి ఉన్నత మైనది

- డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్



వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్

ప్రజాశక్తి-కార్వేటినగరం: ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల కల్లా ఉత్తమ మైనదని జిల్లా విద్యాశిక్షణా సంస్థ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శేఖర్ అన్నారు. బుధవారం వీడ్కోలు సమావేశాన్ని ఛాత్రోపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అన్నివృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఉత్తమ మైనదని, చాత్రోపాధ్యాయులు ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. చాత్రోపాధ్యాయులు దీక్ష, పట్టుదలతో చదివి ప్రభుత్వం త్వరలో నిర్వహించే డీఎస్సీలో ప్రతిభ సాధించి గురువులుగా మారి నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. అనంతరం పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గొప్పతనాన్ని అభివర్ణించారు. అలాగే 44సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకుని డైట్ కళాశాలలో పదవీ విరమణ చేయనున్న శ్రీనివాసును అద్యా యపక బృందం, బోధనేతర బృంధం శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతో ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆధ్యాపకులు, ఛాత్రోపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో 3వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎస్.మూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 10గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలు చిత్తూరు, తిరుపతి, పుంగనూరులలో(బాలికల), శ్రీకాళహస్తి, పుత్తూరు, బంగారుపాళ్యం, రామకుప్పం, మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లిలలో ఉన్నాయని తెలిపారు. 2024-25 విద్య సంవత్సరానికి 3వ తరగతి (ఆంగ్ల మాధ్యమం) ప్రవేశం కొరకు అర్హులైన గిరిజన విద్యార్థులు మే 1 నుంచి ఈ నెల 20వరకు సంబదిత గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్‌కు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో 3వ తరగతికి 40సీట్లు మాత్రమే ఉంటాయని, అందులో ఎస్టీలకు 32, ఎస్సిలకు 5, బిసిలకు 2, ఓసిలకు 1సీట్లు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు. 4వ తరగతి నుంచి 9వ తరగతి (గిరిజన విద్యార్థులకు మాత్రమే) బ్యాక్ లాగ్ సీట్లు ప్రవేశం కొరకు అర్హులైన బాల, బాలికల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు వివరించారు. ఇతర వివరాల కోసం 9490957021కు సంప్రదించాలని సూచించారు.

'జగన్‌ను మళ్లీ సీఎంగా గెలిపించుకుందాం'



ప్రజాశక్తి-కార్వేటినగరం: పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తె ప్రతిభా గాంధీ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీపీ లతబాలాజీ, సర్పంచ్ గీతాంజలి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి వైఎస్ జగనన్న ప్రభుత్వం ఐదేళ్లలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రతి కుటుంభానికి నవరత్నాల పథకంలో భాగంగా కలిగిన లబ్ధిని వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌రాజు, ధనంజయవర్మ, జగదీష్, ధనంజయరెడ్డి, పురంధర్, శ్రీనివాసులునాయుడు, సర్వేస్వర్, జయకుమార్, దర్మయ్య, మునికృష్ణ, చిట్టి, చిరంజీవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సప్తగిరి బ్యాంకు ఏజీఎం పదవి విరమణ

- హాజరైన ధర్మవరం మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి-వెదురుకుప్పం: చిత్తూరు పట్టణంలోని ప్రభాగ్రాండ్ హోటల్‌లో బుధవారం ఏజీఎం జయకుమార్ పదవి విరమణ జరిగింది. ప్రస్తుతం తిరుపతి జిల్లాలోని సప్తగిరి గ్రామీణ బ్యాంక్ ఏజీఎంగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందారు. గతంలో ఎస్ఆర్ పురంలోని 49కొత్తపల్లి మిట్టలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా, అదే బ్యాంకులో మేనేజర్‌గా మండల ప్రజలకు సేవలందించారు. ఫీల్డ్ అసిస్టెంట్ స్థాయి నుంచి ఏజీఎం వరకు పదోన్నతి పొంది ఆయన అందించిన సేవలను మండల ప్రజలు కొనియాడారు. ఇతని భార్య సువర్ణమ్మ ఒంగోలు జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. పదవీ విరమణ కార్యక్రమానికి ధర్మవరం మాజీ ఎమ్మెల్యే సూర్య నారాయణ హాజరయ్యారు.



టీడీపీ ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: కార్వేటినగరం మండలం కేశవకుప్పం పంచాయతీలో బుధవారం టీడీపీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్‌ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

8th cont...

	Red sanders smuggling- Tirupati (Not yet Re Numbered)			
6	PRC No 23/2016 (Club Charge sheet is filed both in Crime no 35/2014 and Crime No 74/2014) Hon'ble III addl., JFMC, Chittoor Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Re Numbered as PRC No 23/2016)	PRC No 23/2016	Pending	Sec.379,353,307 IPC R/w 34 IPC and Sec.20(1) (C)II, III,IV and Sec.29 of A.P. Forest act, Sec.229 of wild life protection act, Sec.55 of Bio diversity act Illegal transport of red sandal
7	PRC No 23/2016 (Club Charge sheet is filed both in Crime no 35/2014 and Crime No 74/2014) Hon'ble III addl., JFMC, Chittoor Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Re Numbered as PRC No 23/2016)	PRC No 23/2016)	Pending	Sec.379,353,307 IPC R/w 34 IPC and Sec.20(1) (C)II, III,IV and Sec.29 of A.P. Forest act, Sec.229 of wild life protection act, Sec.55 of Bio diversity act Illegal transport of red sandal
8	C.C.No.278/2015 on the file of Hon'ble IV addl., JFMC, Chittoor Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Re Numbered as CC NO.542/23)	CC NO. 542/23	Pending	Sec.379 IPC,29&32 A.P Forest Act r/w Sec.3 of Red sandal transit rules, Illegal transport of red sandal
9	C.C.No.37/2016 on the file of Hon'ble III addl., JFMC, Chittoor. Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Not yet Re Numbered)	C.C.No. 37/2016	Pending	Sec.379 IPC,29&32 A.P Forest Act r/w Sec.3 of Red sandal transit rules, Sec.29 of wild life protection act Sec.30 of arms Act Illegal transport of red sandal
10	Hon'ble IV Addl., JFMC, Chittoor	C.C.No. 213/2016	Pending	Sec.34A of A.P. excise Act, Sec.487,420,120 B r/w 34 IPC, Supply of Spurious liquor during election
11	PRC No 75/2018, AJFCM Piler, Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of	PRC No 398/2023	Pending	Sec.379, 353 IPC and 20(1) (C) II,III,IV and Sec.29 of AP Forest act Illegal transport of red sandal

నన్ను గెలిపిస్తే.. అణగారిన వర్గాలకు అందలం

● పులి పుష్పలత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: దళిత సామాజిక వర్గానికి చెందిన తనను శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపిస్తే అణగారిన వర్గాలను అందలమెక్కిస్తానని విధుతలై చిరుతైగల్ కట్చి పార్టీ(వీసీకే పార్టీ) ఎమ్మెల్యే అభ్యర్థి, న్యాయవాది పులి పుష్పలత అన్నారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అనాదిగా నిమ్నజాతులు సామాజికంగా, రాజకీయంగా అణగదొక్కబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళితులను, వెనకబడిన వర్గాలను రాజ్యాంగ, నామినేటెడ్ పదవులకు దూరంగా ఉంచుతున్నారని మండిపడ్డారు. ప్రతిష్టాత్మక శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలిలో ఇప్పటి వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చైర్మన్ పదవి దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే మొదట దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడేలా ప్రతి దళితవాడకు స్మశాన వాటిక, దారిని ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో నిర్మితమవుతున్న అంబేద్కర్ భవనాన్ని పూర్తిస్థాయిలో ఆధునికరించినందుకు రూ.కోటి మంజూరు చేస్తానని చెప్పారు. యాదవుల ఆత్మగౌరవం కోసం పట్టణంలో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.3కోట్లు కేటాయిస్తానని తెలిపారు. యువతకు ఉపాధి నిమిత్తం ప్రతి పరిశ్రమల్లో 60శాతం స్థానిక యువతకు అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న అన్ని సాగు, తాగునీటి



ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజల కష్టాలను తీరుస్తానని తెలిపారు. విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి అంచలంచెలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలు ట్యాంకు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకుడు పులి శ్రీకాంత్, వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే రుణమాఫీ: రాకేష్‌రెడ్డి



ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీ చేస్తామని నగరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్‌రెడ్డి అన్నారు. బుధవారం నగరి మండలంలో కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ ఆర్.బాబు, డీసీసీ జనరల్ సెక్రటరీలు ఢిల్లీ, మాజీ రూరల్ బ్యాంక్ చైర్మన్ నాగేశ్వరరావు, చిరంజీవి రెడ్డి, నాయకులు రత్నం, దివాకర్, గోపి రాయల్, దివాకర, బాబు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్ కాలనీలో ఇండియా ఫోరం అభ్యర్థి ప్రచారం



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: కాంగ్రెస్ పార్టీ అధికారంతోనే పేద వర్గాలకు మంచి జరుగుతుందని ఇండియా ఫోరం చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కీ రాయల్ రామ్ అన్నారు. బుధవారం రామ్‌నగం ¯లో ఇంటింటి ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, ఆ మేర కు ప్రజలు ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. నాయకులు నరేష్, ఉదయ్ కుమార్, మధుకుమార్, సుమంత్, ఇజాక్ బాబు, సురేష్, ఇక్బాల్ భాష, షణ్ముగం, ప్రవీణ్, విజయగౌరీ, ధనలక్ష్మి, సుబ్బయ్య, చందన పాల్గొన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి: మురళిమోహన్



ప్రజాశక్తి-ఐరాల: టీడీపీ అధికారంలోకి రాగానే పేదలకు అభివృద్ధి, సంక్షేమం చేకూరుతుందని టీడీపీ పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పలువురు టీడీపీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారికి ఆయన అండగా ఉంటానన్నారు. ప్రజలందరికీ మేలు జరగాలంటే సైకిల్ గుర్తుకు ఓటేయాలని ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు గిరిధర్ నాయుడు, దిలీప్ కుమార్, వెంకటేష్ చౌదరి, హరిబాబు, గోపి, సుభాష్, సునీల్ చౌదరి, తులసీ ప్రసాద్, తులసీకుమార్ రెడ్డి, యాగమరెడ్డి, దుర్గాప్రసాద్ రెడ్డి, అరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'చిత్తూరుకు అడవిపల్లి నీళ్లు తీసుకొస్తాం..'



ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరుకు అడవిపల్లి నుంచి నీళ్లు తీసుకొచ్చి తీరుతాం అని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్‌మోహన్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన అన్నమయ్య జిల్లా కె.వి.పల్లె మండలంలోని అడవిపల్లి రిజర్వాయర్‌ను మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జనసేన చిత్తూరు నియోజకవర్గ కన్వీనర్ దయారాం, మాజీ మేయర్ కటారి హేమలత, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు కాజూరు బాలాజీ తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గురజాల మాట్లాడుతూ 2018సంవత్సరంలో చంద్రబాబు సీఎంగా కేంద్ర నిధులు అమృత్ పథకం ద్వారా ఆడవిపల్లి రిజర్వాయర్ నుంచి చిత్తూరుకు పైప్‌లైన్ ద్వారా నీరు తరలించడానికి రూ.250కోట్ల వ్యయంతో ప్రతిపాదనలు చేసి దాదాపు 70శాతం పనులు పూర్తయ్యాయని, వైసీపీ పాలకులు మిగిలిన 30శాతం పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. చిత్తూరు నగరంలోని ప్రజల దాహార్తి తీర్చే కార్యక్రమాన్ని అడ్డుకొని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. చిత్తూరు ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించాలని, 2026సంక్రాంతి కల్లా చిత్తూరు నగరానికి అడవిపల్లి రిజర్వాయర్ నుంచి తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాట్లాడుతూ దోచుకోవడం, దాచుకోవడం తప్పితే వేరే పనులు తెలియని వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. ప్రతి ఒక్కరూ సంక్షేమం అభివృద్ధికి ఓట్లేసి గెలిపించాలని, అది ఒక్క నారా చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని అన్నారు. జనసేన చిత్తూరు నియోజకవర్గ కన్వీనర్ మాట్లాడుతూ అడవిపల్లి రిజర్వాయర్ నీటిని చిత్తూరుకు తరలించేందుకు జనసేన, టిడిపి, బిజెపిలు కట్టుబడి ఉన్నాయని పేర్కొన్నారు. చిత్తూరుకు మంచి జరగకుండా చేయాలని వైసిపి నేతలు చూస్తున్నారని, ప్రజలు దీనిని గమనించి ఎన్నికల్లో ఉమ్మడి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఘనవిజయం ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అమూల్యమైన ఓట్లను సైకిల్ గుర్తుపై ముద్రించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు, నాయకులు యశ్వంత్, సంతోష్, ఆరిఫ్, భాను, రూపేష్, వెంకటేష్, పవన్, హేమరాజు, భరత్, రాజు, కోదండ యాదవ్, మహాదేవ సందీప్, దగ్గుపాటి వేంకటేశ్వర చౌదరి తదితరులు పాల్గొన్నారు.

9th cont...

	cases relating to Red sanders smuggling-Tirupati (Re Numbered as PRC No 398/2023)			
12	C.C.No.822/2019 on the file of Hon'ble Spl. Mobile JFMC, Chittoor Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling-Tirupati (Not yet Re Numbered)	C.C.No. 822/2019	Pending	Sec.379 IPC,29&32 A.P Forest Act r/w Sec.3 of Red sandal transit rules, Sec.29 of wild life protection act Illegal transport of red sandal
13	CC No 376/2017 AJFCM, Piler Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling-Tirupati (Not yet Re Numbered)	CC No 376/2017	Pending	Sec.379, 353 IPC and 20(1) (C)II,III,IV and Sec.29 of AP Forest act Illegal transport of red sandal
14	CC No 354/2017 on the file of AJFCM, Piler Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling-Tirupati (Re Numbered as CC No 439/23)	CC No 439/23	Pending	Sec.379, 353 IPC and 20(1)(C) II,III,IV and Sec.29 of AP Forest act, Illegal transport of red sandal

(B) Details about the cases of conviction for criminal offences

S.NO.	Name of court & date (s) of order (s)	Description of Offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
	NIL	NIL	NIL
	NIL	NIL	NIL

*In the case of election to council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- (M.C.VIJAYANANDA REDDY)

172 – CHITTOOR ASSEMBLY CONSTITUENCY

ఉమ్మడి మ్యానిఫెస్టోతో వైసీపీలో

- అన్ని సామాజిక వర్గాలకు ఈ మ్యానిఫెస్టోతో మేలు
- ఎన్టీఆర్ సుజల, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ
- మెగా డిఎస్సీ నిరుద్యోగ యువతకు ఆశాకిరణం
- మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు



ప్రజాశక్తి-శాంతిపురం: జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సారధ్యంలో బిజెపి నేతలతో కలిసి ఉమ్మడి మేనిఫెస్టోను విడుదల చేయడం జరిగిందన్నారు బుధవారం ఆయన స్థానిక టిడిపి కార్యాలయంలో పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆక్సిజన్ లాంటి మేనిఫెస్టోను ఉమ్మడి కూటమి విడుదల చేయడం హర్షినీయమన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు, అగ్రకులాల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం ఉమ్మడి కూటమి తీసుకొచ్చిన ఈ మేనిఫెస్టో అన్ని వర్గాలను ఆకట్టుకుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంలో ఉమ్మడి కూటమి విజయవంతమైందన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అందజేసిన పేదల పెన్షన్‌ను ప్రస్తుతం రూ. 4000కు పెంచుతూ వారికి లబ్ధి చేకూర్చునుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిలిపివేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను పునః ప్రారంభించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు శుద్ధ నీటి తాగు జాలాన్ని అందించే కార్యక్రమంలో భాగంగాఎన్టీఆర్ సుజలను, అన్నార్తుల ఆకలిని తీర్చేందుకు అన్న క్యాంటీన్లను మళ్లీ కొనసాగిస్తామన్నారు. పేద విద్యార్థులకు ప్రతి కుటుంబంలో అర్హులైన వారికి 15 వేల రూపాయలు అందించేందుకు ఉమ్మడి కూటమి మేనిఫెస్టోలో చేర్చామన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేకుండా పది లక్షల వరకు రుణాన్ని అందజేసేందుకు ఈ కూటమి చర్యలు తీసుకుంటుందన్నారు. ఒకటిన్నర కోటి లక్షలతో బీసీ సభ్యులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. మరో ప్రధాన అంశం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లకు 50 సంవత్సరాలకే పింఛను అందజేసే బృహత్తర కార్యక్రమం ఉమ్మడి కూటమి చేపట్టనుందన్నారు. అగ్రవర్ణ పేదలకు సైతం ఈ మేనిఫెస్టో ద్వారా న్యాయం చేకూర్చున్నట్లు తెలిపారు నిరుద్యోగి యువతను దృష్టిలో ఉంచుకొని మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేయనున్నట్లు ఇప్పటికే తెలుగుదేశం పార్టీ అధినేత ఉమ్మడి కూటమి నిరుద్యోగి యువతను దృష్టిలో ఉంచుకొని మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేయనున్నట్లు ఇప్పటికే తెలుగుదేశం పార్టీ అధినేత తెలియజేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గంగా విడుదల చేసిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తమ రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో అమలు అవుతున్న జే బ్రాండ్ విషపూరిత మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తామన్నారు. విద్యార్థులకు అందుతున్న ఫీజు రియంబర్స్మెంట్ను పటిష్టంగా అమలు చేస్తామన్నారు. నిరుద్యోగ యువతను నిర్వీర్యం చేస్తున్న గంజాయి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని వంద రోజుల్లో ఉమ్మడి కుటుంబం అధికారంలోకి రాగానే దానిపై స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేస్తామన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా అమరావతి రాజధాని కి తాము వ్యతిరేకం కాదని చెప్పడం, అధికారంలోకి రాగానే మూడు రాజధానులు అంశాన్ని లేవనెత్తడం దుర్మార్గపు చర్య అన్నారు.కూడా పూర్తి చేయకపోవడంపై ఉమ్మడి కూటమి నిర్ణయంతో అమరావతిని రాజధానిగా చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు చలపతి స్వామి, ఉయ్యాల జయరామిరెడ్డి, ఆర్ఎస్ మణి, లెక్కలజయరాం రెడ్డి, మునిరత్నం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని కంభంపల్లి పంచాయతీ పరిధిలోని సర్పంచ్, క్లస్టర్ ఇంచార్జ్ కోదండరెడ్డి అధ్యక్షతన బుధవారం వైసీపీ నుండి టిడిపిలోకి పలువురు చేరారు. వారికి మండల పార్టీ అధ్యక్షులు మండల అధ్యక్షులు కిషోర్ గౌడ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో విశ్వనాథ్, శకుంతల, శ్రీనప్ప, వెంకటేసు లక్ష్మి, గంగాధర్, మధు సుధన్, టైరునమ్మ, సుబ్బా, హైమవతి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు స్థానిక క్లస్టర్ ఇంచార్జ్, సర్పంచ్ కోదండరెడ్డి పలువురు పాల్గొన్నారు.

టీడీపీ భూటకపు హామీలను నమ్మొద్దు

చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

ప్రజాశక్తి- రామచంద్రపురం (చంద్రగిరి)

రాష్ట్ర ప్రజల టిడిపి బూటకపు హామీలను నమ్మొద్దని.. జగనన్న అంటేనే ఓ నమ్మకం, భరోసా అని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చంద్రగిరిలో మన ఊరికి.. మన మోహిత్ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈ నెల 13వ తేదీన పోలింగ్ కేంద్రంలో చేరుకొని ఫ్యాన్ గుర్తుపై ఉండే బటన్ నొక్కాలని సూచించారు. దాసరి వీధి, జమండ్ల వీధిలో ఎన్నికల ప్రచారం అనంతరం బహిరంగ సమావేశంలో ప్రజలను ఉద్దేశించి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రసంగిస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ తమను ఆదరించి గెలిపించాలని కోరారు.



టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా చమరపాక దివాకర్ రెడ్డి



ప్రజాశక్తి - రామచంద్రాపురం: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శిగా చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన డాలర్స్ గ్రూప్ అధినేత చమరపాక దివాకర్ రెడ్డిని నియమించినట్లు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంనాయుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు రాష్ట్రస్థాయి పదవి ఇచ్చినందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి వెంకటమణి ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు దివాకర్ రెడ్డి గజమాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో బాలచంద్రారెడ్డి, ఆకా దేవరాజులు, బొడ్డు మధుసూదన్ రాయల్, గజ్జల మహేష్, వలిగరం రూపు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం అమ్మకాలపై నిఘా

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్: ఎన్నికల సమయంలో విచ్చలవిడిగా మద్యం రేట్లు పెంచి, నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అమ్మకాలపై నిఘా పెట్టినట్లు అబ్కారీశాఖ డిఎం అయేషా బేగం తెలిపారు. జిల్లాలో 113 మద్యం దుకాణాలు, 10 రెస్టారెంట్లు, ఒక క్లబ్, 4 టూరిజం బార్లు ఉన్నాయని ఒక మిలటరీ క్యాంటిన్, అలాగే చిత్తూరు డిపో పరిధిలో 69 మద్యం దుకాణాలున్నాయని, ప్రతి మద్యం దుకాణం, బార్ల వద్ద మద్యం విక్రయాలపై నిఘా ఉంచుతూ సీసీ కెమరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇటీవల అక్రమ మద్యం అమ్మకాలపై నిర్వహించిన దాడుల్లో పెద్ద మొత్తంలో నాటుసారా, కర్నాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమ మద్యం అమ్మకాలు, అధికరేట్లుకు అమ్మకాలు చేపడితే 95736 32427, 89191 60437, 93986 74616 ఫోన్ నెంబర్లకు ఫిర్యాదు చేయాలని కోరారు.

టీడీపీ విజయానికి

సహకరించండి: మాజీ ఎమ్మెల్యే సీకే బాబు



ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: తెలుగుదేశం విజయానికి సహకరించాలని మాజీ ఎమ్మెల్యే సీకే బాబు అన్నారు. బుధవారం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని దళితవాడలో ఎన్నికల ప్రచార కార్యక్రమం మండల అధ్యక్షులు జయప్రకాశ్ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయానికి పనిచేయాలని ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వ ఏర్పడుతుందని అన్నారు. అనంతరం పలువురు గ్రామస్తులు వైసీపీ నుంచి ఉమ్మడి ఎన్డీఏ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు, నాయకులు లోకనాథం నాయుడు, వంశీ చౌదరి, దేవా తదితరులు పాల్గొన్నారు.

'బాబును భారీ

మెజారిటీతో గెలిపించుకుందాం'




ప్రజాశక్తి-రామకుప్పం: కుప్పం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన టిడిపి అధినేత చంద్రబాబును భారీ మెజారిటీతో గెలిపించుకుందామని మండల టిడిపి నేతలు ఓటర్లకు పిలుపునిచ్చారు. బుధవారం చల్దిగానిపల్లి పంచాయతీలో శంఖారావం కార్యక్రమంలో వారు ఇంటింటా సూపర్ సిక్స్ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు దశాబ్దల క్రితం కుప్పం నియోజకవర్గ పాలకుల నిరాదరణకు గురైందని, చంద్రబాబు కుప్పం శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత నియోజకవర్గం రూపు రేఖల్లో మార్పు వచ్చిందన్నారు. మంత్రిగా, ముఖ్యమంత్రిగా చంద్రబాబు కుప్పం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అభివృద్ధి మరింతగా జరిగి భవిష్యత్ తరాలు బాగుపడాలంటే ప్రతి ఒక్కరు కూడా వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓట్లు వేయాలని వారు అభ్యర్థించారు. కార్యక్రమాల్లో ఆనంద రెడ్డి, మున స్వామి, ఆంజనేయ రెడ్డి, నరసింహులు, చిన్ని కృష్ణ, చలపతి, రామమూర్తి ,సురేష్,సుబ్రీ, నియ్యొ, పద్మమ్మా తదితరులున్నారు.

అన్న గెలుపు కోసం తమ్ముడి ప్రచారం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని పొదలకుంటపల్లి, పెద్ద ఉప్పరపల్లి, అన్నెమ్మగారిపల్లి, పేటూరు పంచాయతీలలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని గెలిపించాలని పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. గడచిన వైసిపి ప్రభుత్వ హయాంలో మేనిఫెస్టోలో చెప్పిన అన్ని హామీలను వంద శాతం నెరవేర్చడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికలలో జగన్ ప్రకటించిన మేనిఫెస్టో పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అంతకుముందు దుర్గం కొండలో గార్గేయ మునీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో అమాస మోహన్, రమణారెడ్డి, ప్రభాకర్, గణపతి, ఈశ్వరయ్య, వెంకటరమణ పలువురు పాల్గొన్నారు.



రాజకీయ ధీ(ఢీ)శాలి చెంచురెడ్డి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రాజకీయాల్లో ఒక్కొక్కరిది ఒక్కోశైలి.. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచురెడ్డిది మరో రకమైన శైలి.. 91సంవత్సరాల ఈ వృద్ధ నేత 1967నుంచి అంటే 57సంవత్సరాలుగా రాజకీయంలో సుదీర్ఘ చరిత్ర ఉన్న నాయకుడు. అయితే 1994ఎన్నికల తర్వాత ఆయన చురుకైన పాత్ర పోషించడం లేదు. జై ఆంధ్ర ఉద్యమం ద్వారా నియోజకవర్గానికి బాగా పరిచయమయ్యారు. గౌతు లచ్చన్న, వెంకయ్య నాయుడు లాంటి నేతలతో పరిచయాలు పెరిగాయి. దీంతో 1978లో జనతా పార్టీ తరపున పోటీ చేయగా 27వేల ఓట్లు లభించాయి. 1983లో టీడీపీ మొదటి సారి పోటీ చేయగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా 24వేల ఓట్లు సాధించారు. 1985లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో 89ఓట్లతో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసి ఓడిపోయారు. 1988 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సుమారు 7వేల ఓట్ల మెజార్టీతో మొదటి సారి గెలుపొందారు. ఆ తర్వాత పోటీ చేసినా విజయం సాధించ లేదు. శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల్లోని కొండ కింద గ్రామాలకు చెందిన రైతులు అడవిలో కట్టెలు కొట్టి సమీప గ్రామాలకు తీసుకొచ్చి విక్రయించుకుని జీవనం సాగించేవారు. వీరిపై అటవీ శాఖ అధికారులు కేసులు పెట్టడం, దౌర్జన్యాలు చేయడం, ఇబ్బందులకు గురి చేయడం జరిగేది. వీరికి అండగా నిలిచిన ఏకైక నాయకుడు చెంచురెడ్డి. వృత్తిరీత్యా ఆయన న్యాయవాది కావడం, కొండ ప్రాంతాలకు సమీపంలోని శ్రీకాళహస్తి మండలం ఎంపేడు గ్రామానికి చెందిన వ్యక్తి కావడంతో ఆయా గ్రామాల వారు ఆయనను సంప్రదించేవారు. వారి కోసం ఆయన ఎంతకైనా తెగించేవారు. అటు అటవీ శాఖ అధికారులతో, ఇటు పోలీసులతో "ఢీ"కొట్టేవారు. అప్పట్లో ఆయన ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. అయినా గ్రామస్థులకు పూర్తి సహాయ సహకారాలు అందించేవారు. అర్ధరాత్రి తలుపు తట్టినా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి గ్రామాల వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తుండేవారు. దీంతో ఆయన ఏ పార్టీ తరఫున పోటీ చేసినా కొండ కింద పల్లెలుగా పిలవబడే గ్రామాల నుంచి పదివేలకు పైగా ఓట్లు సంపాదించేవారు. వ్యక్తిగతంగా అంతా ఇమేజ్ ఉన్న నాయకుడు అప్పట్లో ఆయనే. 1989ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ 1994లో ఆయనకు టికెట్టు ఇవ్వలేదు. ఆ తర్వాత ఆయన రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించడం లేదు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నీటి పారుదల శాఖలో జరిగిన అవినీతిపై ఆయన ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావుకు అర్జీ ద్వారా ఫిర్యాదు చేశారు. ఇంజినీర్లు, సిబ్బంది సహా 14మంది ఒకేసారి సస్పెండ్ అయ్యారు. ఏదైనా పని చేయాలంటే మొండిగా వ్యవహరించేవారు. అయితే 1994 వరకు అధికార పక్షంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. పదునైన మాటలతో ప్రత్యర్థులపై విరుచుకు పడేవారు. బొజ్జల గోపాల కృష్ణారెడ్డి శ్రీకాళహస్తి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడిగా, ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తీవ్ర విమర్శలు, ఆరోపణలు చేశారు. శివరాత్రి సందర్భంగా ఖర్జూర పండ్ల దుకాణం పెట్టినట్టుగా శ్రీకాళహస్తికి వచ్చి పోతుంటారని ఆయనపై చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ శ్రీకాళహస్తి ప్రజలు మర్చిపోవడం లేదు. చెంచురెడ్డి మాటలనే ప్రస్తుత ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, బొజ్జల కుటుంబంపై విమర్శనాస్త్రాలుగా వాడుతున్నారు. అసలే కోతి.. ఆపై తేలు కుట్టింది.. ఆపై కల్లు తాగింది.. ఆపై దయ్యం పట్టింది అనే డైలాగులు కూడా ప్రజల్లో బాగా నాటుకు పోయాయి. ఇతరులపై ఏ విధంగా విరుచుకు పడేవారో సన్నిహితులతో సరసమైన మాటలు మాట్లాడేవారు. 91సంవత్సరాల వయసులో ఇప్పటికీ ఆయన ఆరోగ్యంగా ఉన్నారు. ఏమన్నా ఆరోగ్యం ఎలా ఉంది అని ఎవరైనా అడిగితే ఆరోగ్యం బాగుంది నాయనా.. అదృష్టమే లేదు అని ఒకింత బాధతో (పదవులు రాలేదని) అంటున్నారీ సీనియర్ మోస్ట్ నేత.

ద్విసభ్య నియోజకవర్గాలా.. అదేంటీ..?



ప్రజాశక్తి-దక్షిణి:

వెంకయ్య: అప్పటి ఎన్నికల్లో నియోజకవర్గాల కంటే ఎన్నికైన ఎమ్మెల్యేలు ఎక్కువ మంది ఉండే వారంటారు కదా? ఎలా?

రాజయ్య: గత కాలపు ముచ్చట్లు వింటావా.. 1953 అక్టోబరు ఒకటవ తేదీన అప్పటి మద్రాసు రాష్ట్రం నుంచి విడివడి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. మద్రాసు అసెంబ్లీకి ఆంధ్ర ప్రాంతం నుంచి ఎన్నికయిన 140మంది సభ్యులతో ఆంధ్రరాష్ట్ర శాసనసభను ఏర్పాటు చేశారు. 118నియోజకవర్గాల నుంచి ఎన్నికయిన సభ్యులు వాళ్ళు. ఇప్పటి కాలం వారికి తెలియని మరో విషయం ఏమిటంటే, ఆ రోజుల్లో ద్విసభ్య నియోజకవర్గాలు ఉండేవి. మొత్తం 118నియోజకవర్గాల్లో 22ద్విసభ్య నియోజకవర్గాలు. మళ్లీ వీటిలో 19షెడ్యూల్డ్ కులాలకు కేటాయించగా, మిగిలిన మూడు ద్విసభ్య నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి చొప్పున మూడు షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ చేశారు.

వెంకయ్య: అదేలా? ఒక నియోజకవర్గం నుంచి ఇద్దరూ ఎంపికా?

రాజయ్య: ఎస్సీలకు, ఎస్టీలకు ప్రత్యేక ప్రాతినిధ్యం ఉండేది కానీ ప్రత్యేక నియోజకవర్గాలు లేవు. ద్విసభ్య నియోజకవర్గం ఉన్న చోట ఒక జనరల్ అభ్యర్థిని ఒక ఎస్సీ అభ్యర్థిని లేదా ఒక ఎస్టీ అభ్యర్థిని ఎన్నుకోవాల్సి వచ్చేది.

వెంకయ్య: అలాగా.. ఇంతకీ ఆ పద్ధతి ఎప్పుడు మారింది?

రాజయ్య: 1961లో ద్విసభ్య నియోజకవర్గాలను రద్దు చేస్తూ చట్టం చేశారు.

వెంకయ్య: ఈ పద్ధతి ఎందుకు మానేశారు?

రాజయ్య: కొన్ని సమస్యలు వచ్చాయి. శాసనసభ తో పాటు లోక్ సభ కు కూడా ద్విసభ్య విధానం ఉండేది. ఈ క్రమంలో 1957లో జరిగిన ఎన్నికల్లో వి.వి.గిరి పార్వతీపురం నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. అది ద్విసభ్య నియోజకవర్గం. గిరితో పాటు అక్కడ మరో ఇద్దరు ఎస్టీలు కూడా పోటీ చేశారు. ఆ ఇద్దరికీ గిరి కన్నా ఎక్కువ ఓట్లు వచ్చాయి. అందువల్ల ఇద్దరూ గిరిజనులే అయినా వాళ్లే గెలిచినట్టు ప్రకటించాల్సి వచ్చింది. అంటే అందులో ఒకరు ఎస్టీ ప్రతినిధి, మరొకరు జనరల్ ప్రతినిధి అయ్యారు. దీంతో జనరల్ అభ్యర్థిగా పోటీ చేసిన వి.వి.గిరి ఓడిపోయినట్టయ్యింది. అందుకే ఈ పద్ధతి రద్దు చేసి కొన్ని నియోజకవర్గాలను అచ్చంగా ఎస్సీ ఎస్టీలకు కేటాయించే పద్ధతి అమల్లోకి వచ్చింది

వెంకయ్య: మన జిల్లాలో ఏమైనా ద్విసభ్య నియోజకవర్గాలు ఉండేవా

రాజయ్య: 1953 నాటికి 118 నియోజకవర్గాలున్న ఆంధ్ర రాష్ట్రంలో 1955 ఎన్నికల నాటికి 167 నియోజకవర్గాలుండేవి. వాటిలో 29 ద్విసభ్య నియోజకవర్గాలు. అంటే మొత్తం 196 మంది శాసనసభ్యులు ఎన్నికయ్యేవారు. అప్పట్లో రాష్ట్రంలో 11 జిల్లాలే ఉండేవి. ఇంకా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పుంగనూరు, శ్రీకాళహస్తి, తిరుత్తని, ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వెంకటగిరి, గూడూరు, బుచ్చిరెడ్డిపాలెం ద్విసభ్య నియోజకవర్గాలుగా ఉండేది

వెంకయ్య: సరే రాజయ్య ... మంచి సమాచారం చెప్పావ్.. సూర్యుడు సుర్రుమంటున్నాడు ఇంటింటికి వెళ్తున్నా...

ఎమ్మెల్యే అభ్యర్థుల దృష్టికి నగర సమస్యలు



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు నగర ప్రధాన పార్టీల ఎన్నికల అభ్యర్థులతో చిత్తూరు స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ సొసైటీ బృందం బుధవారం వారివారి కార్యాలయాల్లో భేటీ అయింది. సొసైటీ గుర్తించిన నగర ప్రధాన 9 సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లింది. మొదటగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టిక్కి రాయల్ మాట్లాడుతూ 46 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని చిత్తూరుకు తన సాయి శక్తుల సహాయం చేస్తానని, 22 అంశాలను గుర్తించానని, గెలిచిన మరుక్షణం నుంచి వాటిని నెరవేర్చడానికి కృషి చేస్తానన్నారు. వైసిపి అభ్యర్థి విజయానంద రెడ్డి మాట్లాడుతూ తాను గత నాలుగు సంవత్సరాలుగా చిత్తూరు ప్రజలకి మార్కెట్ గేట్, హాస్పిటల్ స్టాండ్ బిల్లులు తానే చెల్లించానని, అలాగే చిత్తూరుకి సమీపంలో సాఫ్ట్వేర్ కంపెనీని సైతం తన సొంత భూమి ఇచ్చి తీసుకొచ్చానని చెప్పారు. ఇవి తాత్కాలికమని సొసైటీ చెప్పిన అంశాలే కాకుండా ఇంకా కొన్ని ముఖ్య ప్రాజెక్టులు కూడా తన మెదడులో ఉన్నాయని అవి కూడా నెరవేరుస్తానన్నారు. టిడిపి అభ్యర్థి గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ సొసైటీ అంశాలే కాకుండా ఇంకా ఇతర అంశాలను సైతం తన అజెండాలో చేర్చానని వాటి కృషికి పట్టుదలని విక్రమార్కుడిలా పనిచేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అన్ని అంశాలను కూలంకషంగా చర్చించి వాటి కనుగుణంగా సొసైటీని కలుపుకుంటూ అభివృద్ధి ఏంటో చూపిస్తానని అన్నారు. తన పరిచయాలు, పలుకుబడితో ఇండస్ట్రీలను మహానగరాలైన చెన్నై, బెంగళూరుకు సమీపంలో ఉన్న చిత్తూరుకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తానన్నారు. కార్యక్రమంలో తాండవ మూర్తి, శివకుమార్, సత్య, శోభారాణి, శ్రీదేవి, అనురాధ, మురళి, శ్రీనివాస బాబు, మోతి, సాదిక్, కుమరేషన్, రవి, సురేందర్ రెడ్డి, వినోద్ కుమార్, రాజేంద్ర, హేమచంద్ర తదితరులు పాల్గొన్నారు

భవితవ్యం వీరి చేతుల్లోనే..

- **చిత్తూరు పార్లమెంట్ ఓటర్లు 16,43,593 మంది**
- **అసెంబ్లీ నియోజకవర్గాలలో ఓటర్లు 15,67,291మంది**
- **కొత్త ఓటర్లు 84,839 మంది**



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

మే 13న జరగనున్న పోలింగ్ రోజున చిత్తూరు పార్లమెంట్ పరిధిలో 16,43,593 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని చంద్రగిరి, నగరి, జీడీ నెల్లూరు, చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం అసెంబ్లీ నియోజకవర్గాలలో 8,06,070 మంది పురుషులు, 8,34,000 మంది స్త్రీలు, 132 మంది ట్రాన్స్‌జెండర్స్ 3,391మంది సర్వీస్ ఓటర్లు మొత్తం 16,43,593 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఇందులో 42,389 మంది 18-19 వయసు గల ఓటర్లు, 6,586 మంది 85 సంవత్సరాలు వయసు పైబడిన ఓటర్లు, 24,365 మంది వికలాంగులున్నారు.జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలైన పుంగనూరు, నగరి, జిడి.నెల్లూరు, చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం పరిధిలో 7,70,154 మంది పురుషులు, 7,93,682 మంది స్త్రీలు, 75 మంది ట్రాన్స్‌జెండర్స్ 3,380 మంది సర్వీస్ ఓటర్లు మొత్తం 15,67,291 ఓటర్లు ఉన్నారని, ఇందులో 18-19 వయసు గల ఓటర్లు 40,450 మంది ఉన్నారని వీరు తొలిసారి తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, 85 వయసు పైబడిన వారు 6,485 మంది, వికలాంగులు 23,526 మంది ఉన్నారన్నారు.

అసెంబ్లీ నియోజకవర్గాలలోని ఓటర్ల వివరాలు

పుంగనూరు: 1,17,072 మంది పురుషులు, 1,21,791 మంది స్త్రీలు, ఐదుగురు ట్రాన్స్‌జెండర్స్, 388మంది సర్వీస్ ఓటర్లు మొత్తం 2,39,256 మంది ఓటర్లు... ఇందులో 18-19 వయసు గల ఓటర్లు 6,124మంది, 85 సంవత్సరాలు వయసు పైబడిన ఓటర్లు 1,154మంది, వికలాంగులు 3382 మంది నగరి అసెంబ్లీ నియోజకవర్గం 98,537 మంది పురుషులు, 1,04,029 మంది స్త్రీలు, 8 మంది ట్రాన్స్‌జెండర్స్, 139 మంది సర్వీస్ ఓటర్లు మొత్తం 2,02,713 మంది ఓటర్లు... ఇందులో 18-19 వయసు గల ఓటర్లు 5,647 మంది, 85 సంవత్సరాలు వయసు పైబడిన ఓటర్లు 614 మంది, వికలాంగులు 3,307 మంది.

జిడి.నెల్లూరు: 1,01,853 మంది పురుషులు, 1,03,090 మంది స్త్రీలు, ఆరుగురు ట్రాన్స్‌జెండర్స్, 475 మంది సర్వీస్ ఓటర్లు మొత్తం 2,05,424 మంది ఓటర్లు... ఇందులో 18-19 వయసు గల ఓటర్లు 5,094 మంది, 85 సంవత్సరాలు వయసు పైబడిన ఓటర్లు 951 మంది, వికలాంగులు 3,582 మంది.

చిత్తూరు: 98,718 మంది పురుషులు, 1,04,101 మంది స్త్రీలు, 31 మంది ట్రాన్స్‌జెండర్స్, 862 మంది సర్వీస్ ఓటర్లు మొత్తం 2,03,712 మంది ఓటర్లు... ఇందులో 18-19 వయసు గల ఓటర్లు 5,099 మంది, 85 సంవత్సరాలు వయసు పైబడిన ఓటర్లు 1,026 మంది, వికలాంగులు 2,567 మంది.

పూతలపట్టు: 1,08,811 మంది పురుషులు, 1,12,181 మంది స్త్రీలు, 7 మంది ట్రాన్స్‌జెండర్స్, 1,075 మంది సర్వీస్ ఓటర్లు మొత్తం 2,22,074 మంది ఓటర్లు... ఇందులో 18-19 వయసు గల ఓటర్లు 5,094 మంది, 85 సంవత్సరాలు వయసు పైబడిన ఓటర్లు 1,091 మంది, వికలాంగులు 3,842 మంది.

పలమనేరు: 1,32,653 మంది పురుషులు, 1,35,243 మంది స్త్రీలు, 239 మంది సర్వీస్ ఓటర్లు మొత్తం 2,68,135 మంది ఓటర్లు... ఇందులో 18-19 వయసు గల ఓటర్లు 6,578 మంది, 85 సంవత్సరాలు వయసు పైబడిన ఓటర్లు 942 మంది, వికలాంగులు 3,852 మంది.

కుప్పం: 1,12,510 మంది పురుషులు, 1,13,247 మంది స్త్రీలు, 18 మంది ట్రాన్స్‌జెండర్స్, 202 మంది సర్వీస్ ఓటర్లు మొత్తం 2,25,977 మంది ఓటర్లు ఇందులో 18-19 వయసు గల ఓటర్లు 6,814 మంది, 85 సంవత్సరాలు వయసు పైబడిన ఓటర్లు 707 మంది, వికలాంగులు 2,994 మంది.

చిత్తూరు పార్లమెంటు పరిధిలోకి చంద్రగిరి ఓటర్లు

చంద్రగిరి నియోజకవర్గంలో 1,52,988 మంది పురుషులు, 1,62,109 మంది స్త్రీలు, 62 మంది ట్రాన్స్‌జెండర్స్, 399 మంది సర్వీస్ ఓటర్లు మొత్తం 3,15,558 మంది ఓటర్లు... ఇందులో 18-19 వయసు గల ఓటర్లు 8,063 మంది, 85 సంవత్సరాలు వయసు పైబడిన ఓటర్లు 1,255 మంది, వికలాంగులు 4,221 మంది 2024 స్వారత్రికఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

భూసార ప్రాముఖ్యతను రైతులకు తెలపాలి

ప్రజాశక్తి-కలికిరి

భూసార ప్రాముఖ్యతను రైతులకు తెలిపాలని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు డాక్టర్ డి.కోదండరామిరెడ్డి, డాక్టర్ సి.రమణ లు పేర్కొన్నారు. బుధవారం కలికిరి కృషి విజ్ఞాన కేంద్రాన్ని వారు సందర్శించారు. కెవికె సమన్వయకర్త డాక్టర్ జిఎస్. పాండురంగా, శాస్త్రవేత్తలతో కలిసి కెవికెలోని ప్రదర్శన క్షేత్రాలైనటువంటి సమగ్ర కోళ్ళు, గొర్రెల పెంపకం, వర్మీ కంపోస్టు, నర్సరీలో పెంచుతున్న టువంటి మామిడి అంటు మొక్కలు, చీని మొక్కలు, అజోల్లా పెంపకం, సమాచార కేంద్రాన్ని, అద్దె పరికరాల భవనాన్ని, భూసార పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. భూసార పరీక్షకు ఇది సరైన సమయం కాబట్టి తగిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి భూసార పరీక్ష ప్రాముఖ్యతను రైతులకు తెలపాలని సూచించారు. రైతుల అభ్యర్ధన మేరకు టమోటో, మిరప నారును కెవికె సూచించిన ధరకు పెంచి ఇవ్వాలని సూచించారు. ఈ వేసవిలో తొలకరి చినుకులు పడిన వెంటనే లోతు దుక్కులు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కెవికె సమన్వయకర్త డాక్టర్ జి.ఎస్.పాండురంగ, శాస్త్రవేత్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

రాయచోటి : ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ కోసం రూపొం దించిన పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్, రెన్యువల్ కోసం పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదవ తరగతి నుంచి ఉన్నత విద్య వరకు ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఎంప్లా యిమెంట్ పోర్టల్ https://www.employment.ap.gov.in లో ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్, మెయిల్ ఐడి ద్వారా లాగిన్ అయ్యి పూర్తి వివరాలను మీ ఇంటి నుంచి మీ మొబైల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న నిరుద్యోగులకు మీ మెయిల్ ద్వారా జాబ్ మేళా వివరాలు, ఉద్యోగ అవకాశాలు తెలుసుకోవచ్చునన్నారు. 2023-24 విద్యా సంవ త్సరం నుంచి పది, ఇంటర్, డిగ్రీ, ఉత్తీర్ణులైన వారు ఆన్లైన్ ఎంప్లా యిమెంట్ రిజిస్ట్రేషన్ చేసుకో వచ్చునన్నారు.

భాషా నైపుణ్యాలు ఉపాధికి సోపానాలు

ప్రజాశక్తి-రాయచోటి

భాషా నైపుణ్యలే ఉపాధికి సోపానాలని రామ చంద్రరెడ్డి అన్నారు. బుధవారం విజ్ఞాన హైస్కూల్లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి వినోద కార్యక్రమం మూడవరోజు రామచంద్రరెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞానాధార ప్రపంచంలో విషయ పరిజ్ఞానం, చక్కటి భావవ్యక్తీకరణము, బృందంతో కలిసి పనిచేసే మనస్తత్వం వంటివి ఉద్యోగార్తులకు వాంఛనీయమైన గుణాలు అన్నారు. ఇవి చక్కటి భాషా నైపుణ్యాల వల్లే సాధ్యమవుతాయని, పాఠశాల స్థాయి నుంచి భాష నైపుణ్యాలు అలవర్చుకోవడం వల్ల విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుంటారని తెలిపారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి వినోదం ఆధ్వర్యంలో తెలుగుభాష వర్ణమాల, వ్యాకరణాలపై పిల్లలకు అవగాహన కల్పించారు. అనంతరం చేతిరాత నిపు ణులు రెడ్డన్న మాట్లాడుతూ మంచి చేతిరాత నేర్చుకోవడం వల్ల పరీక్షలలో ఎక్కువ మార్కుల పొందవచ్చని తెలిపారు. మంచి చేతిరాతకు ప్రాథమిక స్థాయిలోనే పునాదులు పడాలని, మంచి చేతిరాతను అలవర్చుకోవడానికి కొన్ని మెలకువలు ఆయన పిల్లలకు బోధించారు. కార్యక్రమంలో జెవివి సభ్యులు రామయ్య, రాజశేఖర్, రామచంద్రారెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత :'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

సమాజంలో అన్ని వర్గాల వారికి అభివృద్ధి, సంక్షేమానికి బాటలు వేస్తూ అద్భు తంగా ఉమ్మడి మేనిఫెస్టో రూపొందిందని రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు పేర్కొన్నారు. బుధ వారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లా డుతూ అన్ని రంగాలలో వెనుకబడిన, అప్పుల పాలైన రాష్ట్రాన్ని గడ్డెక్కిస్తూ పేద ప్రజలను ధనికులుగా చేసే విధంగా ఉమ్మడి మేనిఫెస్టో ఉందన్నారు. 2019 ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మోసపోయి చేసినటువంటి ఒక చిన్న తప్పిదం వల్ల ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనటువంటి ఒక జాతి ఏదైనా ఉందంటే అది మన తెలుగుజాతేనని అన్నారు. తెలుగు ప్రజలు అమెరికా లాంటి ప్రపంచ దిగ్గ జాలైనటువంటి ఐటి కంపెనీల భవిష్యత్తును నిర్ణయించేటువంటి స్థాయిలలో దేశ విదే శాలలో మంచి గుర్తింపు పొందారని అన్నారు. రాష్ట్రాన్ని సమర్థవంతంగా అభివృద్ధి పథంలో నడిపించగలిగే ఒకే ఒక్క వ్యక్తి చంద్రబాబేనని ప్రజలు విశ్వసించారని అన్నారు. కార్యక్ర మంలో పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, మైనార్టీ నాయకులు ముస్తాక్ హుస్సేన్, రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్.సతీష్ రాజు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు అధ్యక్షులు పోలి శివకుమార్, తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి సింగన పరశురాం నాయు డు, పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు ప్రారంభం

ప్రజాశక్తి-కలికిరి

బిఎస్ఎన్ఎల్ 4జి సేవలను మద్దెల చెరువులో సిఐపి సిఆర్‌పిఎఫ్ డిఐజి అనుపశర్మ ప్రారంభించారు. ఇది భారత ప్రభుత్వ 4జి సాటిలైట్ ప్రొజెక్టర్‌తో ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎపి సర్కిల్ సిజి ఎంటి ఎం.శేషాచలం మాట్లాడుతూ విని యోగ దారులు మెరుగైన 4జి సేవలు గ్రామీణ ప్రాంతాలకు కూడా అందుబాటులోకి వచ్చా యని తెలిపారు. కార్యక్రమంలో జల్లి అమ రేంద్రరెడ్డి, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీపాదభట్ సేవలు చిరస్మరణీయం : విసి



శ్రీపాదభట్‌ను సత్కరిస్తూ..

ప్రజాశక్తి - క్యాంపస్

తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో గత 30 సంవత్సరాలుగా జ్యోతిష్య విభాగంలో ఆచార్యులుగా పని చేస్తున్నటువంటి ప్రముఖ జ్యోతిష్య శాస్త్రజ్ఞులు, వివిధ సంస్కృత శాస్త్రాల్లో నిష్ణాతులు ప్రొఫెసర్ ఎ. శ్రీపాదభట్ బుధవారం ఉద్యోగ విరమణ చేశారు. విశ్వవిద్యాలయంలో చెలికాని అన్నారావు సభాభవనంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్ కష్ణమూర్తి విచ్చేసి శ్రీపాదభట్ సేవలను కొనియాడారు. ఆయన నిరాడంబరతకు, పనినిబద్ధతకు, విద్యార్థుల పట్ల అంకితభావానికి నిదర్శనమని అన్నారు. విశ్వవిద్యాలయం తరపున వైస్ ఛాన్సర్ ప్రొ.కష్ణమూర్తి, రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.జె.రమాశ్రీ, అకాడమిక్ డీన్ ప్రొ. టి.వి రాఘవాచార్యులు, జ్యోతిష విభాగం వరిష్టాచార్యులు పూర్వకులపతి డా.రాధాకాంత ఠాకూర్, వేద వేదంగా డీన్ ప్రొ. ఉన్ని కష్ణన్ నంబియాతిరి, జ్యోతిష విభాగం అధ్యక్షులు ప్రొ. కష్ణేశ్వర ఝా, ఫైనాన్స్ ఆఫీసర్ వై.వి కష్ణారావు అందరూ కలిసి శ్రీపాదభట్ ని సత్కరించి ఆయన సేవలను ప్రశంసించారు. శ్రీపాదభట్ విశ్వవిద్యాలయంలో జ్యోతిషవిభాగం అధ్యక్షులుగా, పరీక్షా నియంత్రకులుగా, అకాడమిక్ డీన్‌గా వివిధ పదవులలో ఆయన పనిచేసి విశ్వవిద్యాలయానికి ఎంతో కీర్తిని తీసుకొచ్చారని వివరించారు. ప్రొ.శ్రీపాదభట్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ద్వారా తాను ఎంతో పొందానని, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ద్వారా మంచి ఉన్నత స్థితిని ఆ భగవంతుడు తనకు అనుగ్రహించారని, ఉన్నంతకాలం తన శక్తి కొలది పనిచేశానని, భవిష్యత్తులో కూడా విశ్వవిద్యాలయం బాగా అభివద్ధి చెందాలని, విశ్వవిద్యాలయం మరింత ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, విద్యార్థులంతా కష్టపడి చదువుకుని ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సభా సంచాలకులు జ్యోతిష విభాగం అధ్యక్షులు ప్రొఫెసర్ కష్ణేశ్వర ఝా వ్యవహరించారు.

ప్రాచ్య పరిశోధన సంస్థను
సందర్శించిన ఎన్ఆర్ఐ బృందం



ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధన సంస్థను అమెరికాలో అట్లాంటా రాష్ట్రంలో జార్జియాలో ప్రతిష్టాత్మక కంపెనీలు నిర్వహిస్తున్న శ్రీను రెడ్డి(సెరినిటీ ఇన్ఫోటెక్), ఉపేంద్ర రెడ్డి (విజన్ ఇన్ఫోటెక్), రాజశేఖర్ రెడ్డి(సి విజన్ ఇన్ఫోటెక్) ముగ్గురు ప్రవాస భారతీయులు బుధవారం సందర్శించారు. వారు విసి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి అనుమతితో సంస్థలో భద్రపరచబడిన ప్రాచీన రాతప్రతులను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తాళపత్ర , కాగితప్రతుల్లో నిక్షిప్తం చేసిన జ్ఞానసంపదను, లిపులు , అందమైన అక్షరాలు తీర్చడంలో మన ప్రాచీనులు కనబరచిన నైపుణ్యాన్ని సంస్థ సంచాలకులు ఆచార్య పి. సి. వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. మన ప్రాచీన జ్ఞానాన్ని సంరక్షిస్తున్న సంస్థ అభివద్ధికి , నవీనీకరణకు తాము సహకరిస్తామని తెలిపారు. వీరితోపాటు డా. సుందర్ రాజారెడ్డి, మధుసూధన రెడ్డి తదితరులు సంస్థను పరిశీలించారు.

చంద్రగిరి ఓటరు లిస్ట్‌లో ఫొటోలు అస్పష్టం

ఆర్‌ఒకు ఫిర్యాదు చేసిన పులివర్తి సుధారెడ్డి

ప్రజాశక్తి -రామచంద్రాపురం



చంద్రగిరి నియోజకవర్గం ఓటర్ల లిస్ట్ లో ఫోటోలు అస్పష్టంగా ఉన్నాయని, అసలు గుర్తించలేమని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం తిరుపతి ఆర్డీవో కార్యాలయంలో చంద్రగిరి నియోజకవర్గ ఎన్నికల అధికారి(ఆర్వో) నిశాంత్ రెడ్డి ని కలిసి ఫిర్యాదు చేశారు. ఓటర్ లిస్టులో ఫెడ్ అవుట్, బ్లర్ ఫోటోలు అధికంగా ఉన్నాయని, కొన్ని పూర్తిగా గుర్తించలేని విధంగా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫోటోలు స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్వోకు విజ్ఞప్తి చేశారు. అలాగే 25వేల ఓటర్ ఎఫిక్ కార్డ్స్ పంపిణీ చేశామని అధికారులు చెప్పారన్నారు. కానీ వాటీలో సుమారు 10 వేలు మాత్రమే చేరాయి. మిగిలిన 15 వేల ఎఫిక్ కార్డ్స్ ఏమయ్యాయో తెలపాలని కోరారు. అడ్రస్ దొరక్కపోవడంతో పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బంది బిఎల్వో కు అందజేసినట్లు తెలిసిందన్నారు. బిఎల్వోల దగ్గర ఉన్నాయా..? లేక మరెక్కడైనా ఉన్నాయో.. వాటి వివరాలు ఖచ్చితంగా తెలపాలని కోరారు. ప్రతి ఎఫిక్ కార్డు పంపిణీ వివరాలు కోరామన్నారు. గతంలో కూడా కలెక్టర్, ఆర్వో లకు ఫిర్యాదు చేశామన్నారు. పోలింగ్ కు 12 రోజులు మాత్రమే ఉందని ఓటర్ లిస్టులో స్పష్టమైన ఫోటోలు, ఎఫిక్ కార్డ్స్ పంపిణీ త్వరితగతిన పంపిణీ చేయాలని పులివర్తి సుధారెడ్డి కోరారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆర్వో నిశాంత్ రెడ్డి తెలిపారు.

ఐతేపల్లి సచివాలయంలో
మద్యం కేసులు నిల్వ.

మూడు కేసులు మద్యం స్వాధీనం చేసుకున్న ఎన్నికల అధికారులు

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి):

చంద్రగిరి మండలం ఐతేపల్లి పంచాయతీలో వైసీపీ సర్పంచ్ బరితెగించి పులితివారిపల్లి పాత పంచాయతీ భవనంలో మద్యం కేసులు దాచి తాళాలు వేసి వుంచారు. బుధవారం మూడు గంటలకు టీడీపీ నేతలు గుర్తించి ఫ్లయింగ్ స్క్వాడ్ కు ఫిర్యాదు చేశారు. సర్పంచ్ ఫజిల్లా అంజాద్ ఐతేపల్లి సచివాలయం పరిధిలో ఉన్న పాత పంచాయతీ భవనంలో ఎన్నికల కోసం కేసులను డంపింగ్ చేసి తాళాలు వేసుకున్నారు. ఆ భవనం తాళాలు ఇవ్వమని పంచాయతీ కార్యదర్శి చంద్రబాబు కోరినినా సర్పంచ్ పజిల్లా అంజాద్ ఇవ్వలేదని, గత నెల రోజులుగా అతని వద్ద తాళాలు ఉంచుకున్నారని కార్యదర్శి చంద్రబాబు మీడియాకు తెలిపారు. టిడిపి నాయకుల ఫిర్యాదు మేరకు చంద్రగిరి ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని తాళాలు పగులగొట్టి 3 కేసులు(144) క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారాన్ని చంద్రగిరి నియోజకవర్గ ఎన్నికల అధికారి నిశాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సంబంధిత వ్యక్తులపై ఎన్నికల నియమావళి ఉల్లంఘన, ప్రభుత్వ భవనంలో అక్రమంగా మద్యం కేసులు నిలువ ఉంచడం నేరం కింద పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పాకాల సబ్ సిఐ శ్రీహరి రెడ్డి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సర్పంచ్ ఫజిల్లా అంజాద్ ను ఎన్నికల అధికారులు విచారించారు. ప్రభుత్వ భవనంలో మద్యం దాచిపెట్టి ఎన్నికల సమయంలో ఓటర్లకు పంచేందుకు ఎన్నికల నియమావళికి వ్యతిరేకంగా ప్రజాప్రతినిధిగా ఫజిల్లా అంజద్ నిర్వహించారని టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారు.

ప్రచార వాహన డ్రైవర్ పై దాడి

ప్రజాశక్తి-యర్రావారిపాలెం మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం టిడిపి ప్రచార వాహనం ప్రచారం చేస్తుండగా వాహన డ్రైవర్ తరుణ్ కుమార్ (23)తల పై అదే గ్రామానికి చెందిన అరుణ్ కుమార్(26) దాడిచేశాడు. దీనితో తీవ్ర రక్తస్రావం కావడంతో హుటాహుటిన తరుణ్ కుమార్‌ని పీలేరు ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం దాడి చేసిన వ్యక్తిపై పై కేసు నమోదు చేస్తామని బాధితులు తెలిపారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని చందోడు పంచాయతీలో చెందోడు పంచాయతీ సర్పంచ్ దేవా రెడ్డి, మాధవ రెడ్డి, సీనియర్ వైసీపీ నాయకులు దేవా రెడ్డి నాగూర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే మేరీగ మురళిని గెలిపించాలని కోరారు. అనంతరం వైసిపి నాయకులు దేవారెడ్డి నాగోల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంను చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్ మోహన్ రెడ్డి సీఎం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పరంధామిరెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, శశి భూషణ్ రెడ్డి పాల్గొన్నారు.